VISALAANDHRA Phone No. 75301 ఉదయం ★★★ Regd. No. H/VJ41

విశాలాంధ్ర

704796

సంపుటి 26 సంచిక 133 | విజయవాడ 7—9—76 మంగళవారం | 6 పేజీలు 25 పైసలు

విశాలాంధ్ర చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
వెలకు	రు. 6-50	రు. 8-10
3 నెలలకు	22-50	24-30
6 నెలలకు	44-00	47-60
సంవత్సరమునకు	88-00	95-20

ఈరేటు అడ్వాన్సుగా చందా చెల్లించినవారికి మాత్రమే పత్రికనిచ్చును

ఎ. సి. సి. సిమెంటు
సప్లయి చేయుటకు సిద్ధముగా ఉన్నాము.
స్టాకిస్టు.
బొమ్మిశెట్టి అండ్ సన్స్ కంపెనీ
పత్తివారిబజారు — ఒంగోలు, ఫోన్ : 630

సంక్షిప్తవార్తలు

జోర్డాన్‌కు 54 కోట్ల డాలర్ల మిసిలీలు

అమ్మాన్, సెప్టెంబరు 6: జోర్డాన్‌కు 54 కోట్ల డాలర్ల మిసిలీలు అమెరికా వరసగా చేయనున్నది. దీనికి కావలసిన ధనాన్ని సౌదీ అరేబియా చెల్లిస్తుంది. ఈచెల్లింపులపై జోర్డాన్ సౌదీ అరేబియాల మధ్య తర్వాత నెలాఖరుకల్లా జరిగాయి.

తైవాన్‌కు బాంబుదోష్ ప్రస్తి

బాల్టిమోర్: ఇక్కడి తైవాన్ రాయబార కార్యాలయాన్ని త్వరలో మూసివేయవచ్చునని బాధ్యతాయుతమైన వర్గాలు తెలిపాయి

తైవాన్‌తో వాణిజ్యాల విషయం మంత్రి వర్గ సమావేశంలో పరిశీలిస్తామని ప్రధాని జిమ్మీ అకిన్స్ నిన్న చెప్పాడు

ఘనా, మాలి సహకారం

అక్రా: పరస్పర సహకారానికై ఘనా, మాలి మధ్య ఒప్పందం కుదిరిందని ఘనా వార్తా సంస్థ జి. యన్. ఎ కథనం

జాయన్స్ ఆఫ్రికాలో వుండే ఘనా (బ్రిటిష్ మాజీ వలస గోల్డ్‌కోస్టు, బ్రిటిష్ టోగోలాండ్) మాలి (మాజీ ఫ్రెంచి సూడాన్)ల మధ్య అప్పరీ ఓల్టా వుందన్నది.

రష్యన్ భాషా మహాసభ

జార్జా: రష్యన్ భాషా, సాహిత్య పోరదుల తృతీయఅంతర్జాతీయ మహాసభలు రాజధాని జార్జా ఆగస్టునెలాఖరుకు ముగిసింది 50 దేశాలనుండి 2000 మంది కి పైగా రష్యన్ భాషాధ్యాపకులు యీమహాసభలో పాల్గొన్నారు. సోవియట్ పార్టీ ప్రధాన కార్యదర్శి బ్రెజ్నేవ్ పంపిన అభినందన సందేశానికి యీమహాసభ ప్రతినిధులు తమ కృతజ్ఞతను తెలిపారు.

సాగర పటాలు

మాస్కో: సముద్రాలకు సంబంధించిన అట్లాసు ప్రచురించడం సోవియట్‌లో తొలిసారి (పారంభమైంది. ఈ అట్లాసు తయారు చేయడంలో అనేక మంత్రి మండలులూ, ప్రభుత్వ శాఖలూ, వివిధ పరిశోధనా సంస్థలూ పాల్గొన్నాయి.

కేంద్రానికి రాష్ట్రంచే లక్ష టన్నుల బియ్యం

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు వెల్లడి

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 6

తరుగు రాష్ట్రాలలో సంసేకరణకై కేంద్ర ప్రభుత్వానికి మరో లక్షటన్నుల బియ్యం రాష్ట్రప్రభుత్వం సరఫరా చేస్తున్నట్లు ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు

రాబోయే ఉత్పత్తి సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగిస్తూ, ఇప్పటివరకు సెంట్రల్ పూల్‌కు రాష్ట్రప్రభుత్వం సరఫరా చేసిన 10 లక్షల టన్నుల బియ్యానికి ఈ లక్ష అదనమని తెలియజేశారు.

1975-1976 సంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం 13.5 లక్షల టన్నుల బియ్యాన్ని విల్వ చేసింది.

వ్యవసాయ రంగంలో సాధించాల్సిన ఉత్పత్తిని గూర్చి ప్రతి సంవత్సరం ప్రభుత్వము ఇలాంటి సదస్సును నిర్వహిస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు తెలియజేశారు.

ప్రణాళిక సంఘం సభ్యులు శ్రీ శివరామన్ ప్రసంగిస్తూ, కేంద్ర ప్రభుత్వం మాతవంపై పరిశోధన, విస్తరణ, క్షేత్ర కార్యక్రమాలను సమన్వయ పరచి అమలు చేస్తున్నందు వలన ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం అభివృద్ధిని సాధించిందని చెప్పారు.

ఇతర రాష్ట్రాలకు ఎన్ని విజ్ఞప్తులు చేసినా విదుపయోగమయిందని వెల్లడించారు.

వ్యవసాయ రంగం, ఇతర రంగాలలో పనిచేసే వుద్యోగులకు శిక్షణా, పదుపాయాలివ్వడం అత్యవసరమని ఆయన తెలియజేశారు.

ధాన్యం సుత్పత్తికి కల్పించే (పాధాన్యతను, పండించిన ధాన్యానికి సరసమైన ధరను చెల్లించడానికి కూడా కృషి సల్పనని శ్రీ శివరామన్ వ్యక్తం చేశారు. ఆహారధాన్యాల సుత్పత్తి, సరఫరా విషయంలో ప్రభుత్వం ప్రైవేట్ రంగానికి సంబంధించి, పారిశ్రామిక ఉత్పత్తులపై ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు మాదిరిగా తర్కాలు చేసట్టడానికి పరిశీలించాల్సిన సమయం ఆసన్నమయిందని శ్రీ శివరామన్ వెల్లడించారు.

కార్మిక సమస్యలపై మెమొరాండం

ఐ.ఎన్.టి.యు.సి. చే

హైదరాబాదు, సెప్టెంబర్ 6

కార్మికులకు సంబంధించిన సమస్యలపైన ఐ.ఎన్.టి.యు.సి ఉపాధ్యక్షులు శ్రీమొహమ్మద్ గౌస్ నాయకత్వాన ప్రతినిధివర్గం కేంద్ర హోంశాఖ మంత్రి శ్రీ కె. బ్రహ్మానందరెడ్డిని మొన్న ఇక్కడ రాజభవన్‌లో కలిసి మెమొరాండం అందజేశారు.

రాష్ట్ర కార్మిక విధానం అమలపరించి, రహస్య ఓటింగ్ పద్ధతి ద్వారా కార్మిక యూనియన్లను గుర్తించాలని మెమొరాండంలో కోరారు.

ఆయన 1947 ఇండస్ట్రియల్ డిస్ప్యూట్సు చట్టం, 1948 (పేడీ యూనియన్ చట్టం, తదితర కార్మిక చట్టాలు చాలాకాలం క్రితం రూపొందించడం జరిగిందని, ప్రస్తుత ఆర్థిక కార్యక్రమం దృష్టిలో ఉండకపోవటానికి సవరణ చెయ్యవలసిన అవసరముందని చెప్పారు. (వి.వి.)

నైరుతి ఆఫ్రికా ప్రజల పోరాట సంస్థ అధ్యక్షులు డా॥ సాంనాంజోమాకు జాంబియాలోని భారత్ హైకమిషనర్ శ్రీ కె. శ్రీనివాసన్ యిటీవల 45 కేసుల పాదరక్షలను బహుకరించినప్పటి దృశ్యం

పరక్కా సమస్యపై చర్చలకు బంగ్లా ప్రతినిధివర్గం ఢిల్లీ రాక నేడే

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

పరక్కా జలాల సమస్యపై భారత నాయకులతో తర్వాత జరిపేందుకు బంగ్లాదేశ్ ప్రతినిధివర్గం రేపు ఇక్కడికి రానున్నదని అధికార ప్రతినిధి నేడిక్కడి తెలియజేశారు.

భారతదేశం పంపిన ఆహ్వానం మేరకు బంగ్లా ప్రతినిధివర్గం రానున్నది.

ద్వైపాక్షిక సమస్యలు అంగీకృత పరిష్కారాన్ని సాధించే నిమిత్తం అర్థవంతమైన తర్వాత జరపటానికి బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం రాక అవకాశాన్ని కల్గించగలదని. ప్రతినిధివర్గం రాకకోసం ఎదురుచూస్తున్నామని అధికార ప్రతినిధి తెలిపాడు.

పరక్కా జలాల సమస్యపై ముందు పరిష్కారం లేకుండా తర్వాత జరపటానికి భారతదేశం సిద్ధంగావుందని సెప్టెంబరు 3 వ తేదీన బంగ్లాదేశ్ హైకమిషనర్‌కు భారత ప్రభుత్వం తెలియ జేసింది. ఈ విషయంపై బంగ్లాదేశ్ ప్రతిపాదనలను ఎలాంటి అడ్డంకులు లేకుండా పరిశీలించటానికై తర్వాత జరపటానికి సిద్ధంగా వున్నట్లు భారత్ తెలిపింది.

ఐ.రా.స. జనరల్ అసెంబ్లీ ఎజండాలో తమసమస్యను చర్చించాలని కోరిన బంగ్లాదేశ్ తమ సమస్యపై భారత దేశంతో తర్వాత జరపటానికి సిద్ధంగా వున్నట్లు ఆగస్టు 25వ భారత దేశానికి హామీనప్రాయంగా తెలిపింది.

అంటే కొరత మాసాలలో గంగాజలాల పంపిణీని గురించి తాను చేసిన ప్రతిపాదన పైన మాత్రమే తర్వాత జరపాలికోరింది.

పరక్కా సమస్యను అంతర్జాతీయంచేయటానికి బంగ్లాదేశ్ ప్రయత్నం చేస్తున్న ప్రయత్నాలను గమనిస్తూ, భారత ప్రభుత్వం పొరుగు దేశాలతో సమస్యలను దైపాక్షికంగానే పరిష్కరించుకోవాలన్న వర్గం ఇక్కడికి చేరుకోవచ్చునని అంటున్నారు.

తన విధానానికి అనుగుణంగా తిరిగి బంగ్లాదేశ్ ప్రభుత్వానికి తర్వాతకై సెప్టెంబరు 13వ ఆహ్వానం పంపింది.

ఏడుగురు సభ్యులు గల బంగ్లాదేశ్ ప్రతినిధివర్గానికి మార్వరీలా డిప్యూటీ చీఫ్ అడ్మినిస్ట్రేటర్ అడ్మిరల్ ఎం. హెచ్ ఖాన్ నాయకత్వం వహిస్తున్నారు. ఆయన వరదనీరోదం, జలవనరులు, విద్యుత్ వ్యవహారాలు చూస్తున్నారు.

భారత ప్రతినిధి వర్గానికి వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జగజీవన్‌రామ్ నాయకత్వం వహిస్తారు.

విదేశాంగ శాఖ, వ్యవసాయశాఖ సీనియర్ అధికారులు ఆయనకు తర్వాతలో సహాయపడుతారు.

రేపు మధ్యాహ్నం బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం ఇక్కడికి చేరుకోవచ్చునని అంటున్నారు.

రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలో బహుముఖం కానున్న ఉత్పత్తి

రూర్కెలా, సెప్టెంబరు 6

పూర్తి ఉత్పత్తి 1.25 లక్షలకు చేరుకోవస్తున్న రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీలో ఇప్పటివరకు తిరిగిమతి చేసుకోబడుతున్న వస్తువులను ఉత్పత్తి చేయటం ద్వారా ఉత్పత్తిని బహుముఖం చేయనున్నారు.

ప్రస్తుతం ప్లాట్ ఉత్పత్తులను తయారు చేస్తున్న సంస్థ రూర్కెలా ఉక్కు ఫ్యాక్టరీ సమీప భవిష్యత్తులో బొకారోలో కూడా వీటి ఉత్పత్తి ప్రారంభం కావున్నది.

వివిధ రకాల బాయిలర్ ఉత్పత్తుల ప్రారంభం కావటంతో ఉత్పత్తిని బహుముఖం చేయటానికి సంబంధించి ఇప్పటికే కొంత విజయాన్ని సాధించినట్లు ఫ్యాక్టరీ జనరల్ మేనేజర్ డాక్టర్ ఏ. యల్. అగర్వాల్ చెప్పారు.

గౌహతిలో ఎ.ఐ.సి.సి.సి సమావేశం

నవంబరు 20 నుండి

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

ఎ.ఐ.సి.సి సమావేశం గౌహతిలో నవంబరు 20, 21, 22 తేదీల్లో జరుగుతుంది.

తూర్పు మండలంలోని 8 ఎ.ఐ.సి.సి. ఈ సభను నిర్వహిస్తాయి. సభ ప్రాంగణానికి "జవహర్ నగర్" పేరు పెడతారు.

ఈ సభ నవంబరు 5 నుండి జరగవలసి వుంది. కాని పార్లమెంటులో రాజ్యాంగ సవరణ బిల్లు ప్రవేశపెట్టిన దృష్ట్యా సభను వాయిదా వేయటం జరిగింది. (పధాన కార్యదర్శి శ్రీమతి పూర్ణి ముఖర్జీ చెప్పారు.

ఎ. ఐ. సి. సి ఎజెండాలో (పధానంగా పార్లమెంటులో (పతిపాదించిన రాజ్యాంగ మార్పులు ఉండగలవన్నారు.

మేనెలలో ఢిల్లీలో గత ఎ.ఐ.సి.సి సమావేశం జరిగినప్పుడు స్వరణ్‌సింగ్ నాయకత్వాన ఉన్న పార్టీ కమిటీ (పాథమిక సిఫార్సులు ఆమోదించారు.

భారత్‌లో చైనా నూతన రాయబారి ఢిల్లీ పయనం

పెకింగ్, సెప్టెంబరు 6

భారతదేశంలో చైనా మానవ రాయబారిగా నియమింపబడిన చెన్‌చావోయాంగ్ తన పదవీ బాధ్యతలను స్వీకరించే నిమిత్తం నే డిక్కడనుండి ఢిల్లీకి బయలుదేరారని న్యూచైనా అధికార వార్తాసంస్థ తెలియజేసింది.

రంగూన్, బాంకాక్‌లలో కొద్ది రోజుల పాటు గడిపిన అనంతరం ఆయన న్యూఢిల్లీకి చేరుకోవచ్చునని దౌత్యవర్గాల ద్వారా తెలుస్తున్నది.

పెకింగ్ విమానాశ్రయంలో చైనాలోని భారత రాయబారి శ్రీ కె. ఆర్. నారాయణన్ ఆయనకు వీడ్కోలు చెప్పారు.

రెండు దేశాల రాయబారులను మార్పిడి చేసుకోవాలని గత ఏప్రిల్ 15 వ తేదీన జరిగిన విషయం పాఠకులకు విదితమే.

కాచిగూడా నుండి గ్రీన్‌ల్యాండ్ గెస్ట్‌హౌసుకు సిటీబస్ సర్వీసు

హైదరాబాద్, సెప్టెంబరు 6

ఆంధ్రప్రదేశ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్టు కార్పొరేషన్ కాచిగూడా నుండి పాత ఎంఎల్. ఎ. క్వార్టర్సు, పెద్దపేరియట్, సర్దార్ మండల్ మీదుగా బేగంపేట రోడ్ గ్రీన్‌ల్యాండు గెస్టుహౌస్ వరకు కొత్త సిటీ బస్సుసర్వీసును శనివారం 8 వ తేదీ నుండి (పవేశపెట్టనున్నట్లు ఒక (పకటనలో పేర్కొన్నారు. ఈ బస్సు నెంబరు 83. సదరు బస్సు 45 నిమిషాలకు ఒకసారి చొప్పున రోజుకు 15 సార్లు తిరుగుతుందని ఆ (పకటన తెలిపింది.

వాయిదాల కొనుగోలు పద్ధతిపై ఉద్యోగులకు ఇళ్లుకొనే సౌకర్యం

కేంద్ర హోం మంత్రికి మెమొరాండం

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాద్, సెప్టెంబరు 6

పారిశ్రామిక గృహనిర్మాణ సహకార సంఘాలతో ఆర్ టి సి నిర్మించిన 300 గృహాలను (పస్తుతం విక్రయిస్తున్న మూడవ, నాలుగవ తరగతి ఉద్యోగులు తాయితాం పద్ధతిపై కొనుగోలు చేయడానికి అనుమతించాలని కేంద్ర హోంశాఖమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డికి ఒక (పతినిధి వర్గం విజ్ఞప్తి చేసింది.

(పతినిధివర్గంలో ఎపి యస్ ఆర్ టి సి. ఇంజినీర్స్ యూనియన్ లేబర్ కాంటీ సభ్యులు వంగపాటి అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ జి. ఎస్. రావు కార్యదర్శి శ్రీ పి. ఆర్. కె రాజు, శేషగిరిరావులు వున్నారు.

షాప్స్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం సవరణ

హైదరాబాదు సెప్టెంబరు 5

షాప్స్ అండ్ ఎస్టాబ్లిష్‌మెంటు చట్టం 966 సు సవరిస్తూ గవర్నరు నేడు ఒక ఆర్డినెన్సు జారీచేశారు.

తనిఖీ పదునగా 5 సంవత్సరాలపాటు ఉద్యోగం చేసిన వారికే గ్రాట్యుటీ చెల్లించే విధంగా చట్టాన్ని సవరిస్తూ ఈ ఆర్డినెన్సు జారీ చేయబడింది.

మార్కెటింగ్, ధాన్యం నిల్వల సౌకర్యాలు కల్పించేందుకు కేంద్ర సహాయం

హైదరాబాదు సదస్సులో కేంద్రమంత్రి శ్రీ షింధే హామీ

(విశాలాంధ్ర విలేకరి)

హైదరాబాదు, సెప్టెంబరు 6

రాష్ట్రంలో పండించిన ధాన్యానికి మార్కెటింగ్, నిల్వ సౌకర్యాలను కల్పించడానికి కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర రైతాంగానికి అన్ని విధాల సహకరిస్తుందని కేంద్ర ఆహార వ్యవసాయ శాఖ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. షింధే హామీ ఇచ్చారు.

1976-77 రాష్ట్రరాబీఉత్పత్తికి సంబంధించి ఏర్పాటు చేసిన మూడు రోజుల వ్యవసాయశాఖ అధికారుల సదస్సును శ్రీ షింధే నేటి ఉదయం జూబ్లీ హాలులో (పారంభిస్తూ రాష్ట్ర ప్రభుత్వం గత సంవత్సరం సేకరించిన ధాన్యం నిల్వల విషయమై ముఖ్యమంత్రి, వ్యవసాయశాఖ మంత్రి ఎస్ సి ఐ. అధికారులతో తాను చర్చలు కొనసాగిస్తున్నట్లు (పకటించారు.

గత సంవత్సరం ధాన్య సేకరణ విషయంలో రాష్ట్ర ప్రభుత్వం సాధించిన తర్వాతను కేంద్ర మంత్రి (పస్తావిస్తూ ఈ విషయంలో పంజాబ్ కన్నా ఆంధ్రప్రదేశ్ అధిక్యత సంపాదించిందని అభినందించారు దీనికితాత్పర్యం సామర్థ్యం లేకపోవడం. మానవ కృషి కూడా (పధాన కారణం అయింది. అందుకు (పతిష్ట శ్రీ వెంగళరావు నాయకత్వానికి దక్కుతుందని శ్రీ షింధే అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు సభకు అధ్యక్షత వహించారు. వ్యవసాయశాఖ మంత్రి శ్రీ జె. చొక్కారావు ఆహ్వానం పలికారు.

ఆంధ్రప్రదేశ్ సాధించిన వ్యవసాయ ఉత్పత్తి విషయంలో కేంద్ర ప్రభుత్వం హర్షాన్ని వెలిబుచ్చిందని శ్రీ షింధే తెలియజేశారు.

ఎకరానికి పాగు దిగుబడిలో, తమిళనాడు, పంజాబు రాష్ట్రాలు కన్నా ఆంధ్రప్రదేశ్ చాలా వెనుకబడి వుండని వెల్లడిస్తూ కనీసం హెక్టారుకు 22 క్వింటాళ్ళ ధాన్యాన్ని పండించాలని కేంద్ర మంత్రి సూచించారు

మొక్కజొన్న విషయంలో ఆంధ్రప్రదేశ్ కన్నా కర్నాటకలో 2½ రెట్లు అధిక దిగుబడి వుందని చెప్పారు,

రాష్ట్రంలో సాగులోకివచ్చే భూమి సంబంధ కన్నా మూడింతలు అధికం పంట దిగుబడి విషయంలో పంజాబ్ కన్నా అధిక్యత సాధించలేక పోయినప్పటికి కనీసం దానిలో సగటు పనుమైన దిగుబడినైనా సాధించాలని వ్యవసాయశాఖమంత్రి శ్రీషింధే వ్యవసాయశాఖ అధికార్లకు సూచించారు,

ప్రత్తి దిగుమతి

ప్రత్తి (కాటన్) పంట విషయంలో దేశం అమోఘమైన ఉత్పత్తిని సాధించినప్పటికి వినియోగించుకోలేక పోయాం. గత సంవత్సరం 60 కోట్ల రూపాయల విలువగల ప్రత్తి విదిగుమతి చేసుకున్నాం, ఇది పై ద్రాక్షకు విదానాల విషయానికి సంబంధించిన సమస్యఅని ఆయన అన్నారు.

710 కోట్ల రూపాయల విలువగల ఆహార ధాన్యాలు (ఇ. 400 కోట్ల విలువగల ఎరువులు దిగుమతి చేసుకున్నట్లు శ్రీ షింధే వెల్లడించారు.

ఎయిర్‌మెయిల్ సర్వీసు ప్రారంభం

భారత్ — పాక్‌ల మధ్య

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

భారత్-పాకిస్తాన్‌ల మధ్య ఎయిర్ మెయిల్ సర్వీసు తిరిగి నేడు (పారంభమైంది.

1971 లో రెండు దేశాల మధ్య విమాన సర్వీసులు రద్దుకావడంతో ఎయిర్ మెయిల్ సర్వీసులు మార్పిడి నిలిపివేయబడింది.

ఢిల్లీ - లాహోర్ రంగంలో బాలాకి నాలుగు పార్సెల్, బొంబాయి, కరాచీ రంగంలో బాలాకి అయిదుపార్సెల్ ఎయిర్ మెయిల్ మార్పిడి జరుగుతుంది.

గోదావరి నీటిమట్టం తగ్గుముఖం

రాజమండ్రి, సెప్టెంబరు 6

గోదావరికి వరద నీటి మట్టం ధవళేశ్వరం ఆనకట్ట వద్ద తగ్గుముఖం పట్టింది.

మోనిహన్ ముఖంపై క్రీమ్ విసిరిన వ్యక్తి

న్యూయార్క్, సెప్టెంబరు 6

అమెరికా సెనేటులో డెమొక్రటిక్ నామినేషన్ కోసం (పచారం చేస్తున్న డేనియల్ పాట్రిక్ మోనిహన్ ముఖంపై నిన్న మాడ్రిమ్ ముద్ద కొట్టాడు.

మొదట తత్తరపడిన మోనిహన్ దాన్ని తుంపమీదినుండి తుడిచి నవ్వుతూ నోట్లో వేసుకు రుచి చూశాడు.

క్రీమును జానె విసిరినట్టు యూత్ ఇంటర్నేషనల్ పార్టీ (ఇప్సిస్)కి చెందిన వాడినని గట్టం వున్న ఒక వ్యక్తి చెప్పాడు ఈ సంఘటనను ఫొటో తీసేందుకు అయిన ముందుగానే తన సొంత ఫొటోగ్రాఫరిని తెచ్చుకున్నారు.

మోనిహన్‌కు ఉన్నకాలి రుచి ఉంది కనుక ఈ క్రీమ్ విసిరానన్నారు.

సైప్రస్‌లో 'పాపులర్‌ఫ్రంట్' విజయ పరంపర

అనేకచోట్ల 64 శాతం ఓట్లు : బాలెట్లలో కమ్యూనిస్టు అభ్యర్థుల అగ్రస్థానం

నికోసియా, సెప్టెంబరు 6

సైప్రస్ పార్లమెంటుకు జరుగుతున్న ఎన్నికల్లో గతరాత్రి అందిన మొదటిసమాచారాన్నిబట్టి "పాపులర్ ఫ్రంట్ మనవిజయాలు సాధించింది.

కమ్యూనిస్టులు, సోషలిస్టులు, లిబరల్స్ ఉన్న ఈ సంఘటనకు లార్నాకా ప్రాంతంలో 64 శాతం ఓట్లు వచ్చాయి, మిరబాదులకు సాంప్రదాయకంగా కంచుకోట వంటి విమసోల్ ప్రాంతంలో కూడా పాపులర్ ఫ్రంట్ 60 శాతానికి పైగా ఓట్లు సాధించడం విశేషం.

అధ్యక్షులు ఆర్చిబిషప్ మకారియోస్‌ను పాపులర్ ఫ్రంట్ బలపరిస్తోంది గ్లాఫ్కోస్ క్లెరిడిస్ నాయకత్వాన ఉన్న మితవాద "డెమొక్రటిక్ రాలీ" పార్టీకి అతి తక్కువ ఓట్లు దాదా నెమ్మదిగా వస్తున్నాయి.

సాంప్రదాయకంగా అన్ని పార్టీలకంటే అత్యధిక శాతం ఓట్లు సంపాదించే ఇలియమైన కమ్యూనిస్టు పార్టీ (అకెల్) ఈ ఎన్నికల్లో మరిన్ని విజయాలు సాధించింది.

అనేకచోట్ల ఎన్నికల బాలెట్‌లో కమ్యూనిస్టు అభ్యర్థులు అగ్రభాగాన నిలిచారు. కమ్యూనిస్టు పార్టీకి లార్నాకాలో 43 శాతం, ఫమగుస్టాలో 47 శాతం ఓట్లు వచ్చాయి లెక్కింపు ఇంకా ముగియలేదు.

1974 లో అధ్యక్షుడు మకారియోస్‌ను కూలదోయడానికి సైప్రస్‌పై టర్కీ దురాక్రమణ తర్వాత ఎన్నికలు జరగడం ఇదే ప్రథమం.

60 స్థానాలు గల పార్లమెంటులో 15 స్థానాలకు ఎన్నికలు జరిగాయి, మిగతా 15 స్థానాలు టర్కిష్ సైప్రియట్లకు చెందినవి గత 12 సంవత్సరాలుగా టర్కిష్ సైప్రియట్లు పార్లమెంటును బహిష్కరిస్తున్నారు.

కమ్యూనిజం

సెప్టెంబర్ సంచికలో...

* మహత్తర అంతర్జాతీయశక్తి అలీన ఉద్యమం — తుర్పుగంటి నాగేశ్వరరావు
* హిందూ సాంప్రదాయానికి నిజమైన ప్రతినిధులు ఎవరు? — కె. యస్. మహేంద్ర
* సోవియట్ పర్యటనానుభవాలు — నల్లమల గిరిప్రసాద్
* ఇటలీ కమ్యూనిస్టుపార్టీ — పై లేర్ రోసీ
* కాంగ్రెస్ - కమ్యూనిస్టుపార్టీ సంబంధాలు — మొహిత్ సేన్
* మారుతున్న తృతీయ ప్రపంచం — పై విజయ్‌కుమార్
* కార్మిక సెకారు — కె. జి. శ్రీవాత్సవ
* పార్టీ నిర్మాణంపై కేంద్రకార్యవర్గ నిర్మాణశాఖ పత్రం

విడిప్రతి 75 పై. సంవత్సరం చందా 8 రూ

మేనేజర్,
కమ్యూనిజం, చందం బిల్డింగ్స్ - విజయవాడ.4.

విశాలాంధ్ర పబ్లిషింగ్‌హౌస్, విజయవాడ

సంచార పుస్తక ప్రదర్శన

అనంతపురంజిల్లా కార్యక్రమం

10.9.76 & 11.9.76	యాడికి, గుత్తిటౌన్, గుత్తి R.S.	25.9.76	ధర్మవరం
12.9.76 & 13.9.76	పామిడి, పుట్టకరూరు, కొనకండ్ల	26.9.76 & 27.9.76	చెన్నేకొత్తపల్లి, న్యామద్దల, గుటూరు, కొత్తచెరువు, బుక్కపట్నం
14.9.76	గుంతకల్	28.9.76	పెనుగొండ
15.9.76 & 16.9.76	గడేకల్లు, విడపనగల్లు, పెద్దకొట్టాలిపల్లి, ఉరవకొండ	29.9.76 & 30.9.76	రొద్దం, మడకశిర, పరిగి
17.9.76 & 18.9.76	అమిదాల, రాకెట్ల, బెళుగుప్ప, కణేకల్లు	1.10.76	హిందూపురం
19.9.76 20.9.76 21.9.76 22.9.76	రాయదుర్గం, కల్యాణదుర్గం, అత్మకూరు, అనంతపురం	2.10.76	లేపాక్షి, చిలమత్తూరు
23.9.76 & 24.9.76	బుక్కరాయసముద్రం, శింగనమల, నార్పల, బత్తలపల్లి	3.10.76 & 4.10.76	కొడికొండ, గోరండ, కొండకమర్ల
		5.10.76	కదిరి
		6.10.76	నల్లచెరువు, తనకల్
		7.10.76 8.10.76	తలుపుల, తరిమెల

పై ప్రాంతాలలోని పాఠకులు కార్యకర్తలు వ్యాను సిబ్బందికి తోడ్పడి హెచ్చు సాహిత్యం అమ్మకానికోర్పడవలసిందిగా కోరుచున్నాము

విశాలాంధ్ర

1976 సెప్టెంబరు 7 మంగళవారం

విద్యా వ్యవస్థ

ఏ దేశంలోనైనా విద్యా వ్యవస్థకు ప్రత్యేక స్థానం వుంటుంది. దేశపురోగతికీ, వ్యక్తి వ్యవస్థల చైతన్యాన్ని యినుమడింప చేయడానికి విద్య జీవం. స్వేచ్ఛా స్వాతంత్ర్యం, సమానత్వం, సాంఘిక న్యాయం కల్పిస్తూ భావితరాల వారిని తీర్చిదిద్దగల మహత్తర సాధనం విద్యావ్యవస్థ.

కానీ భారతదేశ విద్యారంగంగానీ, విద్యా వ్యవస్థగానీ దేశ ప్రయోజనాలను సంపూర్ణంగా తీర్చగల స్థితిలో లేదు అల్‌జీబ్రా చేయాల్సిన విద్యారంగం యింకా అ ఆలు దిద్దుకొంటున్నది. అంటే విద్యా వ్యవస్థలో గణనీయమైన విజయాలు ఫలితాలు సాధించబడలేదనికాదు. త్వరితగతిన మారుతున్న ప్రపంచ, దేశ పరిస్థితులకు సమతుల్యంగా లేదని మాత్రమే చెప్పవలసి వుంటుంది.

పాఠ్యగ్రంథాల రూపకల్పన, వాటికి అనువైన విధంగా శిక్షణ, పరీక్షల నిర్వహణలలో శాస్త్రీయమైన, దేశ రాజకీయ, ఆర్థిక, సాంఘిక ప్రయోజనాలను తీర్చే పద్ధతులున్నాయా అంటే లేదు. సనాతన భావాల పెట్టుబడిదారీవర్గ ప్రయోజనాలు సంరక్షించే సూత్రీకరణలు, వక్రీకరణలకు నిలయంగా పాఠ్య గ్రంథాలు వుంటున్నాయి. సృజనాత్మకంగా ప్రపంచ గమనాన్ని విశ్లేషించేందుకు, అనువైన భావస్ఫోరకమైన, చైతన్యయుతమైన పాఠాలు నేర్పుతున్నామా?

ప్రాథమిక పాఠశాలల దగ్గరనుండి ఉన్నత విద్యాసంస్థల వరకు విద్యార్థి అనుభవంగడించి యా పు దిద్దుకోవడానికి ఆధునికమైన పరికరాలు, సదుపాయాలున్న ప్రయోగశాలలు (లేబరేటరీలు) ఆ తరువాత అంశమైన శాస్త్రీయమైన పరీక్షా పద్ధతులు మనకుయింకా ఏర్పడలేదని చెప్పాలి. అలాంటివే వున్నట్లయితే 7 వ తరగతి నుండి పోస్టు గ్రాడ్యుయేట్ కోర్సుల వరకు మన ఫలితాలు 20 నుండి 25 శాతంవరకు లేదా అంతకంటే తక్కువగా జోగుతూ సాగనక్కరలేదు.

ఆయా రాష్ట్రాలలోని విశ్వవిద్యాలయాల సిలబస్‌కు సారూప్యత వుండడంలేదు. కొన్ని చోట్లయితే జిల్లాకొక విధానంగానూ, పద్ధతిగానూ వుంటున్నది. విద్యా రంగంలో ఈలాంటి కృత్రిమమైన అవరోధాలు కల్పించబడకుండా సమగ్రమైన సమన్వయంతోకూడిన విద్యా దృక్పథం ఎలా ఏర్పడగలదు?

నిర్బంధ ప్రాథమిక విద్య అన్నది రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలలో వున్నది. వెనుకబడిన కులాల, జాతుల వారికి ఇతోధిక ప్రోత్సాహాన్ని, ప్రాధాన్యతలను యివ్వాలని నిర్ణయింపబడింది. కానీ ఆచరణ అఖిల భారత విద్యా సర్వే ప్రకారం మన రాష్ట్రంలో 200 కు పైగా జనాభాగల 7 వేల గ్రామాల్లో పాఠశాల సౌకర్యాలు లేవు. షెడ్యూల్డు కులాల, జాతులకు చెందిన విద్యార్థుల సంఖ్య అనేకచోట్ల దిగజారిపోతున్నదనికూడా అనేక సర్వేల్లో స్పష్టీకరించబడింది. మరి విద్యారంగం ఏ దిశగా పురోగమిస్తున్నదో గమనించడానికి ఈ ఉదాహరణలు చాలవా?

అలాగే ఉపాధ్యాయుల, అధ్యాపకుల ఉద్యోగ పరిస్థితులు కూడా అంతంతమాత్రంగానేవున్నాయి. బ్రతక లేక బడిపంతులన్న సామెతకు కాలం చెల్లినా వారు యింకా యితర వృత్తా దేవులాటలు కొనసాగించాల్సిన దుస్థితిలో వున్నారు. చిన్న 'పంతుళ్ళ' సంగతి అటువుంచి కాలేజీ అధ్యాపకులకు సంబంధించిన యు. జి. సి. స్కేళ్ళ పథకం పంచవర్ష ప్రణాళికల ఉత్సవాలు చేసుకొంటున్నది. ఇదిగో ప్రకటిస్తున్నామంటుండగానే పుణ్యకాలంకాస్త గడిచిపోతున్నది.

విద్యార్థుల సౌకర్యాలకు సంబంధించికూడా గణనీయమైన మార్పులు రావాల్సివుంది. హాస్టలు సౌకర్యాలు, బుక్ బ్యాంకులు, యితర సౌకర్యాలు పెద్ద ఎత్తున అందచేయాల్సిన ఆవశ్యకత ఎంతయినావుంది. ప్రధాని ప్రకటించిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమంలో విద్యార్థులకు సౌకర్యాలన్న అంశాలన్న త్వరితగతిని అమలు చేయడం అవసరం.

ప్రస్తుత విద్యావ్యవస్థవల్ల కొంతమంది మాత్రమే లాభం పొందుతున్నారు. దానిని మార్చవలసిన ఆవశ్యకతవుంది. విద్యను ప్రసాదించిన మాతృదేశంపట్ల కృతఘ్నుతాభావంతోవుండి, పరాయి దేశస్థుల ప్రోద్బలంతో మాతృ దేశాన్ని మోసగించడానికైనా వెనుదీయని కొందరు బుద్ధిజీవులున్నారని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి ఉపాధ్యాయ దినోత్సవ సభలో అన్న మాటలు దేని సూచిస్తున్నాయో మనం అర్థం చేసుకోలేమా?

విద్యా వారోత్సవాల సందర్భంగాగానీ, ఉపాధ్యాయ దినోత్సవాలు పురస్కరించుకొని యివ్వాలైనా విద్యావ్యవస్థపట్ల సహేతుకమైన విధానాన్ని అవలంభించడం అందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సమన్వయంతో కూడిన మార్గాలను అన్వేషించడం ముఖ్యం.

వచ్చే అయిదేళ్ళలో అందరికి గృహవసతి

హర్యానా ముఖ్యమంత్రి వెల్లడి

చండీఘర్, సెప్టెంబరు 6

హర్యానాలో వచ్చే అయిదు సంవత్సరాలలో ప్రతి ఒక్కరికీ గృహవసతికల్పించడమనుకుంటిని హర్యానా ముఖ్యమంత్రి శ్రీ బి. డి. గుప్తా చెప్పారు.

విన్న జిల్లాలో ఒక బహిరంగసభలో మాటాడుతూ రాష్ట్రంలో గృహనిర్మాణ కార్యక్రమానికి అర్థిక సహాయం చేయడానికి ఎల్. ఐ. సి. బ్యాంకులతో ప్రభుత్వం సంప్రదింపులు జరుపుతుందన్నారు.

ఈ కార్యక్రమం యిప్పటికే ప్రారంభమయింది, ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమం క్రింద కేటాయించిన స్థలాలలో 25 వేల మందికి గృహవసతి కల్పించేందుకు ఈ సంవత్సరం రు. 5 కోటు కేటాయించడం జరిగిందని శ్రీ గుప్తా చెప్పారు.

రాజమండ్రిలో అపురూపమైన పురావస్తువులతో విలసిల్లే

రాళ్లబండి సుబ్బారావు మ్యూజియం

(మా రాజమండ్రి విలేకరి)

ఆంధ్రదేశంలో అత్యంత ప్రాచీన చారిత్రక ప్రాధాన్యంగల నగరాలలో రాజమహేంద్రవరం ఒకటి. పట్టణంలో ఎటూ చూసినా వేయి సంవత్సరాల క్రితం రాజరాజనరేంద్రునికి పూర్వం ప్రజలు ఎలా వుండేవారు? అంతకు క్రితం తెలుగువారి చరిత్ర ఏమిటి? తెలుగు కవితామతల్లికి మొదటిసారిగా శ్రీకారం చుట్టిన శ్రీ నన్నయ్య ఇక్కడ ఎక్కడ నివసించాడు? దారకాంధ్రకవుల ఎక్కడ చేశారు? అనాటి వజ్ర అర్థికవిధానం ఏమిటి? అనాటి మహా శిల్పులు ఎవరు; ఇలాంటి ప్రశ్నలు కొత్తవారికే కాదు, ఇక్కడ నిత్యమూ నివసించే జిజ్ఞాసువులకు సైతమూ పుటుకొస్తూనే వుంటాయి. మద్రాసు నుండి రాజమండ్రి మీదుగా కలకత్తా వెళ్ళే ఈనాటి ద్రాంక్‌రోడు ఒకనాడు అశోక చక్రవర్తి వేయించిన రోడ్డని చెపుతారు. గోదావరి రైలు స్టేషను ప్రాంతాన్ని కోటగుమ్మం అంటారు. ఈనాటి మునిసిపల్ హైస్కూలు వున్న ప్రాంతం, గోదావరి పాత బ్రిడ్జికి వున్న ఉత్తర ప్రాంతాన్ని, రత్నాంగి, చిత్రాంగి మేడలని చెపుతారు.

గోదావరి స్టేషను ప్లాటుఫారాన్ని ఆనుకొనివున్న బెర్లిపోను ఎక్స్‌టెంషన్ ఆవరణలో త్రవ్వకాలు జరపగా అతి ప్రాచీనమయిన విగ్రహాలు దొరికాయి. వాటిని అక్కడినుండి తరలించారు. గోదావరి స్టేషన్‌లో ఓవర్ బ్రిడ్జి కట్టడానికి ప్లాటుఫారంమీద తవ్వకాలు సాగించినపుడు ఒక విగ్రహం తలగునపాలై పెచ్చుకి నగిలి పూడిపడ్డింది. అంతకుమించి త్రవ్వే అధికారం రైల్వే అధికారులకు లేనందున మిగతా భాగం భూమిలోనే వుండిపోయింది. తూర్పు గోదావరిజిల్లా జైన, బౌద్ధమతాలకు కేంద్రంగా వర్ధిల్లిన అనేక సాక్ష్యాధారాలున్నాయని పరిశోధకులు చెపుతారు.

ఇలాటి చారిత్రక ప్రాధాన్యతకల పట్టణంలో శ్రీ రాళ్ళబండి సుబ్బారావు గవర్నమెంటు మ్యూజియం పురాతత్వశాఖ కేవలం రాజమండ్రికే కాక ఆంధ్ర దేశపు అత్యంత ప్రాచీనచరిత్రకు ప్రతిరూపంగా కనిపిస్తుంది.

ఈ మ్యూజియానికి ఒక చరిత్ర వుంది. ఈ మ్యూజియంలోకి వివిధ ప్రాంతాల వస్తువులను సేకరించడానికి ధాపివి స్థాపించిన చారిత్రక పరిశోధకులు సాగించినకృషి, క్రమ ఎంతగానో వుంది. 1967 ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం ఆర్కియాలజీ అండ్ మ్యూజియంశాఖ ఈ మ్యూజియాన్ని స్వీకరించి దక్కటి భవనాన్ని నిర్మించి అత్యంత చారిత్రక ప్రాధాన్యతగల ప్రాచీన వస్తుసంపదని భద్రపరచారు.

ఈ మ్యూజియం 1922 ఆంధ్ర చారిత్రక పరిశోధన సంస్థ పేరుతో సుప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు స్వర్గీయులు శ్రీయుతులు చిలుకూరి నారాయణరావు, బుద్ధూరి వీరభద్రరావు, భరణి వెంకటకృష్ణారావు, మల్లంపల్లి సోమశేఖరశర్మ ప్రభృతులచే స్థాపింపబడింది. ప్రసిద్ధ చారిత్రక పరిశోధకులు, చరిత్రకారులు శ్రీ రాళ్ళబండి సుబ్బారావు దాదాపు 20 సంవత్సరాలు ఈ సంస్థకి గౌరవకార్యదర్శిగా పనిచేసి ఎన్నో అమూల్యమైన శిలాశాసనాలను, తాళపత్ర గ్రంథాలను ప్రాచీన వస్తు సంపదని, ముద్రిత గ్రంథాలను, అనాడు విజయనగరం రాజులాటి వదాన్యుల సహకారంతో ఒక స్వంత భవనాన్ని గోదావరి నదీతీరములో సంపాదించి సంస్థకి వశం చేశారు. స్వర్గీయ సుబ్బారావు ఈ సంస్థకి చేసిన అమూల్యమైన సేవలను ప్రభుత్వంగుర్తించి రాళ్ళబండి సుబ్బారావు గవర్నమెంటు మ్యూజియంగా పేరు పెట్టి జారిపల్లి గల గౌరవాన్ని వ్యక్తం చేసింది.

ఈ ఆంధ్ర చారిత్రక పరిశోధక సంస్థ 1926 నుండి చారిత్రక పరిశోధనపై ఒక త్రైమాసిక పత్రికను నిర్వహించేది. అది ఈనాటికీ ప్రచురింపబడుతోంది. అయితే ప్రభుత్వమే ఆ పత్రికను ప్రచురిస్తోంది.

1927 నాటికి ఎన్నో చారిత్రక ప్రాధాన్యం గల వస్తు సంపదను సేకరించి యిందులో భద్రపరిచారు. పండితులు చారిత్రక పరిశోధకులు దేశంలోని వివిధ ప్రాంతాలనుండి యిక్కడికివచ్చి అమూల్యమైన వస్తువులను సేకరించడానికి చేసిన సహకారము నిర్వహించినదిగా 1940 శాతవాహన పండిత, రాజరాజనరేంద్ర పట్టాభిషేక పండిత, కళింగదేశ చరిత్ర, కాకతీయ పండిత, రెడ్డిరాజుల చరిత్ర, వేంగిపండిత, విజయనగరం పండితులవంటి అమూల్యమైన చారిత్రక ప్రాధాన్యంగల ప్రత్యేక పండితులను ప్రకటించింది. అవి చారిత్రక పరిశోధకులకు అమూల్యమైన సంపదగా వినియోగపడ్డాయి. వాటిలో రెడ్డిరాజుల చరిత్ర మాత్రమే ప్రస్తుతం అమ్మకానికి సిద్ధంగా వుంది. తక్కినవి లేకపోవడం అడుగుతున్న చారిత్రక పరిశోధకులకు తగిన ఆటంకం కలిగిస్తుంది. మిలిగిన వాటిని ప్రభుత్వం వెంటనే ప్రచురించడానికి పూనుకోవడం ఎంతో అవసరం.

ఈ మ్యూజియానికి చెందిన 1400 చదరగజాల స్థలంవుంది. దానిలో నిర్మించిన భవనం స్థలంకలిపి కలిపి దాదాపు రు. 3 లక్షలవిలువ వుంటుంది. ఈ మ్యూజియంలో 300 రకాల పైగా తాళపత్ర గ్రంథాలు, 58 శిలా శాసనాలు 35 తామ్ర శాసనాలు వున్నాయి తెలుగు సంస్కృత భాషల్లో ఈ శాసనాలున్నాయి.

క్రీ పూ 300 సంవత్సరాల క్రితంకాలంనుండి ఈస్టిండియా కంపెనీ కాలం వరకూ గల అనేక అపురూప నాణెములు వున్నాయి. ఇందులో మూడు బంగారు నాణాలు కూడా వున్నాయి. ఈ నాణేలలో శాతవాహనులు, కుషాణులు, తూర్పు చాళుక్యులు, పల్లవులు, పాలంకాయములు. 15 వ శతాబ్దపు విజయనగర రాజుల నాణేలు వున్నాయి.

తాళపత్ర గ్రంథాలలో వేదాలు, పురాణం ఆయుర్వేదం, జ్యోతిషం, తెలుగు సంస్కృత, వ్యాకరణ గ్రంథాలున్నాయి. 10 వ శతాబ్దపు కృష్ణాజిల్లా గురిందగుంటి శాసనం. కాకతీయుల శిలా శాసనం, 11 వ శతాబ్దపు రాజమండ్రి శిలాశాసనం, 11వ శతాబ్దపుకోన హైహైహయుల కాలంనాటి తూర్పు గోదావరిజిల్లా రాజోలులాలూకా కాటిపాక జైన విగ్రహం వున్నాయి. రెండు వేల సంవత్సరాల క్రితపు బౌద్ధకాలంనాటి ఇటుకలు, మట్టిపాత్రలు, తదితర వస్తువులు వున్నాయి.

కళింగ దేశానికి చెందిన తూర్పుగంగ వంశస్థులు, తూర్పు చాళుక్యులు, రెడ్డి రాజులు, విజయనగర రాజులకు చెందిన తామ్ర శాసనాలు ముద్రికలతో వున్నాయి. వాటిలో 111 తామ్రపత్రాలున్నాయి.

అపురూప దారుశిల్పం

1975 గోదావరి వరదలలో ఒక నగ్న స్త్రీమూర్తి దారుశిల్ప కళాఖండం కొట్టుకు వచ్చింది. దానిని రెండవ రైలు బ్రిడ్జికి చెంతన రైల్వేవారికి దొరకగా అధికారులు భద్రపరచివున్న ఈ మ్యూజియంకి ఇచ్చివేశారు. ఈ దారు విగ్రహం మీటరుపైగా ఎత్తు వుంది. నిశితపర్యంతం పర్యంగ సుందరంగా ఒక సజీవమూర్తి అక్కడ నిలుచుని వుందా అన్న భ్రమకలుగుతోంది. ఏ ప్రాంతపు మహాశిల్పి దానిని మలిచాడో తెలియదు. పరిశోధకులు చెప్పాలి. ఈ మ్యూజియంలో ఈ దారు శిల్ప కళాఖండం ఒక ప్రత్యేకత. ఈ శిల్పం మహారాష్ట్రానో మధ్యప్రదేశ్‌దో, ఆంధ్రప్రాంతందో పరిశీలించడం అవసరం.

అమూల్య గ్రంథాలు

అపురూపమయిన సంస్కృత, ఆంధ్ర, ఆంగ్ల జర్మన్, లాటిన్ అమెరికన్ భాషల్లోగల వేదం విజ్ఞానశాస్త్రం, అమూల్యమయిన 8 వేల గ్రంథాలు యీ మ్యూజియంలో వున్నాయి. ప్రపంచంలోని వివిధ సంస్థల నుండి అత్యంత అనాసక్తికరమయిన విషయాలు తెలిపే 30 పత్రికలు వస్తాయి.

చరిత్ర, పురాతత్వం శాస్త్రం, తెలుగు భాషా శాస్త్రం మొదలయిన వాటిపై అనేక గ్రంథాలున్నాయి. ఈ గ్రంథాలు యం. ఎ. విద్యార్థులకేగాక, లా, చారిత్రక పరిశోధకులకు ఎంతగానో ఉపయోగపడతాయి.

స్థానిక ప్రభుత్వ కళాశాలలో చరిత్ర పురాతత్వ శాస్త్రం, తెలుగు యం. ఎ. పెట్టాలనే ఆందోళన చిరకాలంగా వుంది. ఇందుకు మ్యూజియంలోని గ్రంథాలు ఎంతగానో ఉపకరిస్తాయి.

ఒక ప్రయివేటు సంస్థ యాజమాన్యంలో ఎన్నో కష్ట నష్టాల కోర్చి అపూర్వ ప్రాచీన వస్తువులను, గ్రంథాలను సేకరించిన మహానుభావులు చిరస్మరణీయులు.

ఇందులో గ్రంథాలయం ఉచితంగా పఠన గ్రంథాలయంగా పెట్టుకుంటే సామాన్య ప్రజలు వినియోగించుకొనేవారు. ప్రభుత్వం దానిని పరిపాలనకున్నాక ఆ సౌకర్యం పోయింది. స్థానిక ఆంధ్ర కేసరి యువజన సమితి కృషి ఫలితంగా దానిని ఉచిత పఠనాలయంగా చేయడకు నిర్ణయించబడింది. ఇందుకు ప్రభుత్వం 1975 ఆగస్టులో అనుమతికూడా ఇచ్చింది. కాని యింతవరకూ ఆవరణలోకి రాకపోకలకు ప్రభుత్వం ఆర్కియాలజీ అండ్ మ్యూజియంశాఖ ఈ మ్యూజియాన్ని స్వీకరించి దక్కటి భవనాన్ని నిర్మించి అత్యంత చారిత్రక ప్రాధాన్యతగల ప్రాచీన వస్తుసంపదని భద్రపరచారు.

సాహిత్య సేవ

ఈ సంస్థ కేవలం మ్యూజియంగానే కేంద్రంగా రూపొందింది.

రాష్ట్రంలో పలు ప్రాంతాలలో చరిత్రకు సంబంధించిన సమావేశాలూ గోష్ఠులను ఏర్పాటుచేసి ఇక్కడి ప్రాచీన చారిత్రక వస్తుసంపదని ప్రదర్శించేవారు.

నిరుటి గోదావరి వరదల్లో కొట్టుకొచ్చిన అపురూప దారుశిల్ప కళాఖండం



రాజోలు తాలూకా తాటిపాకలో దొరికిన పెద్ద జైన విగ్రహం

ఈ అమూల్యమైన మ్యూజియంకు ప్రదేశం మాత్రం చాలా తక్కువ. రైల్వేస్టేషను ఇస్టేషనుకు, విద్యాసంస్థలకు వద్ద మ్యూజియం గుర్తించి తగిన ప్రదర్శక సౌకర్యాలుండాలి.

తూర్పుగోదావరిజిల్లాలో ఇంకా వివిధ ప్రాంతాలలో గల చారిత్రక ప్రదేశాలు, రాజమండ్రి పట్టణంలోను పరిశోధనలు జరిపారు. జిల్లాలో వివిధ ప్రాంతాలలో వుండిపోయిన చారిత్రక ప్రాధాన్యంగల సంపదని ఇక్కడికి తరలించి భద్రపరచాలి. స్థానిక పాత ఆర్ట్సుకాలేజీ ఆవరణలోని మండపాలు విగ్రహాలు, కాపరాలను ఇక్కడికి చేర్చాలి.

ఈ మ్యూజియంలో పరిశోధకులకు వసతి ఏర్పాట్లు లేవు. పరిశోధకులకు వసతి గృహ నిర్మాణం చేయాలి.

ఈ మ్యూజియంలో ప్రభుత్వ మ్యూజియం గైడ్ లెక్చరర్‌గా ఉత్సాహవంతులు శ్రీ బొల్లా ప్రకాశ అక్కిరాజు, లైబ్రేరియన్ శ్రీ కొత్త గోపాలకృష్ణ యం. డి ఏ నందూరి వెంకట సీతారామయ్యలు పని చేస్తున్నారు. మ్యూజియం చూడవచ్చిన వారికి ఎంతో ఓపికగా విషయాలను వివరిస్తారు. రాజమండ్రి పట్టణానికి వచ్చే వారిలో అనాసక్తి పర్యటక పాత ఎలక్ట్రికల్ కార్పొరేషన్ వద్ద గోదావరిగట్టున గల శ్రీ రాళ్ళబండి సుబ్బారావు ప్రభుత్వ మ్యూజియం సందర్శించవచ్చు.



పురావస్తు ప్రదర్శనశాలవున్న ప్రస్తుత భవనం

బహుముఖ ప్రజ్ఞాశాలి శ్రీ కృష్ణమాచారి

శ్రీ స్వరణ్ సింగ్ ప్రభృతుల జోహార్లు

మద్రాసు, సెప్టెంబర్ 6

కీర్తిశేషులు శ్రీ టి. టి. కృష్ణమాచారి బహుముఖ ప్రజ్ఞాశాలి అని పేర్కొనడం జరిగినవారిలో శ్రీ స్వరణ్ సింగ్ జోహార్లర్పించారు.

శ్రీ కృష్ణమాచారి స్మారకార్థం విన్న ఏర్పాటు చేయబడిన లైబ్రరీ, పరిశోధన కేంద్రాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

ఈ సభకు రాష్ట్రగవర్నర్ శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా అధ్యక్షత వహించారు.

శ్రీకృష్ణమాచారితో తనకు ఏవిధంగా వ్యక్తిగత స్నేహసంబంధాలు, సదభిప్రాయం కలిగాయో తెలియజేశారు శ్రీ కృష్ణమాచారి. 1911 లో జెనీవాలో జరిగిన ఐ. టి. యు. ఆర్థిక, సాంఘిక మండలి సమావేశాలకు తనను పంపాలని సూచించడంద్వారా విదేశీ సంబంధాలలోకి తనను పంపించిన వ్యక్తి కూడా ఆయనేనని శ్రీ స్వరణ్ సింగ్ అన్నారు.

ఈ సమావేశానికి హాజరుకావటం అంతర్జాతీయ సమస్యలను లోతుగా అధ్యయనం చేసే అవకాశం తనకు కలిగిందన్నారు.

తరువాత కీర్తిశేషులు శ్రీ జి. వి. సుబ్బారావు, శ్రీ కృష్ణమాచారి సలహాదారు మేరకే కష్టమైన పరిహారం సమస్యపై పాకిస్తాన్‌తో చర్చలు జరపవలసిందిగా తనను కోరడం జరిగిందన్నారు.

సెనెగల్ విద్యామంత్రి మద్రాసు రాక

మద్రాసు, సెప్టెంబర్ 6

సెనెగల్ ఉన్నత విద్యామంత్రి ఒస్మాన్ కమారీ నిన్న ఢిల్లీనుండి ఇక్కడకు మూడు రోజుల పర్యటనకై వచ్చారు.

కమారీ వెంట ఆయన భార్య, భారత్‌లో సెనెగల్ రాయబారి వున్నారు.

విమానాశ్రయంలో ఆయనకు తమిళనాడు గవర్నరు సలహాదారు శ్రీ ఆర్. వి. సుబ్రహ్మణ్యన్ విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. తెంగభాష్యం, మద్రాసు ఐ. ఐ. టి. డైరెక్టర్ డాక్టర్ కె. వి. ఎండలైలా స్వాగతం చెప్పారు.

ఆయన తిరిగి సెప్టెంబరు 8 న ఢిల్లీ వెళ్తారు

ఆలోచనాధోరణులలో మార్పులను తెచ్చిన నూతన ఆర్థిక కార్యక్రమం

మహారాష్ట్ర అభివృద్ధి మహాసభను ప్రారంభిస్తూ కేంద్ర మంత్రి శ్రీ శంకర్‌ఘోష్ ఉద్ఘాటన

నాగపూర్, సెప్టెంబర్ 6

దేశ మంతటా దూరంలో 20 అంశాల ఆర్థిక కార్యక్రమం విప్లవాత్మకమైన మార్పులను తీసుకువచ్చిందని, దేశ చరిత్రలో అది ఒక మలుపు వంటిదని కేంద్ర పరిశ్రమల శాఖ స్టేట్ మంత్రి శ్రీ శంకర్‌ఘోష్ విన్న చెప్పారు.

20 అంశాల కార్యక్రమం జాతీయాభివృద్ధికి రెండు రోజుల రాష్ట్రస్థాయి మహాసభను ప్రారంభిస్తూ 20 అంశాల కార్యక్రమం దృఢ సంకల్పాన్ని; ఆశలను కల్పించిందని, జాతి సంక్షేమంలో ప్రతి వ్యక్తి వ్యక్తిగత బాధ్యతనుగుర్తిస్తున్నారని శ్రీ ఘోష్ చెప్పారు.

ప్రస్తుత పరిస్థితిని అవకాశంగా తీసుకుని ప్రధాని ఏవైతే అమలు సరిదారాని పరిశీలనతో నూతన శకాన్ని కల్పించడం ప్రతి దేశభక్తుని కర్తవ్యమని కూడా ఆయన అన్నారు

మూడు వేలమంది ప్రతినిధులు హాజరైనట్టు ఈ మహాసభకు మహారాష్ట్ర పరిశ్రమల మంత్రి శ్రీ ఎన్. ఎం. జోషీ అధ్యక్షత వహించారు.

అత్యవసర పరిస్థితి ప్రకటనకు దారితీసిన పరిస్థితులను వివరిస్తూ ప్రజాస్వామ్యాన్ని ప్రజాస్వామిక సంస్థలను నాశనం చేయడానికి పాసిస్టు మితవాద అభివృద్ధి నిరోధక శక్తుల కుట్రలు, ప్రధాని సమయానుకూలంగా తీసుకొన్న చర్యలవల్ల ఓడింపబడ్డాయని శ్రీ ఘోష్ అన్నారు

అత్యవసర పరిస్థితిని ఏర్పడిన ప్రమాదం తప్పిపోయిందని, దేశ పరిస్థితి సాధారణ స్థితికి వచ్చిందని ఆయన చెప్పారు.

గత సంవత్సరం 101 మిలియన్ టన్నుల వ్యవసాయోత్పత్తి ఈ సంవత్సరం 118 మిలియన్ టన్నులకు పెరిగింది. పారిశ్రామికోత్పత్తిలో 5 శాతం పెరుగుదల రేటు కనిపించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి మూడు నెలలో పెరుగుదల రేటు పదిశాతం పైగా వుంది అని శ్రీ శంకర్ ఘోష్ చెప్పారు.

ఆగ్రాజిల్లాలో వరద బీభత్సం

ఆగ్రా, సెప్టెంబర్ 5

కైరోలి తాసిల్‌లో ఆదివారం పట్టణంలో ఎక్కువ ప్రాంతంలో ప్రవహిస్తున్న వరద నీటిని దయటకు పంపుటకు రైల్వే లైను పొడవునా ఆదనంగా తూములు ఏర్పాటు చేయాలని రైల్వేఅధికారులను అగ్రా జిల్లా అధికారులు కోరారు

ఆదివారాలో పరిస్థితి అదుపులో వున్నప్పటికి అనేక ప్రాంతాలు ఒక మీటరు నుండి రెండు మీటర్ల నీటిలో మునిగి వున్నాయని అధికార వర్గాలు తెలిపాయి.

రైల్వే స్టేషనను, రైల్వే కాలనీని కాపాడడానికి రైల్వే అధికారులు ప్రయత్నాలు చేస్తున్నారు.

అయితే మదుర పట్టణంలో సాధారణ పరిస్థితి నెలకొన్నది. పల్లపు ప్రాంతాలు నుండినీటిని పంపుల్వారా తోడివేస్తున్నారు

జిల్లాలోని ధౌల, సాదర్ తాసిల్‌లో అనేక గ్రామాలు ఇంకా నీటిలోనే మునిగి వున్నాయి. వరద ఉధృతి ఇంకా తగ్గలేదు.

శ్రీ వీరమాచనేని బంగారయ్య మృతి

ఏలూరు, సెప్టెంబరు 6

కీర్తిశేషులు డాక్టర్ తిలక్ తండ్రిగారైన శ్రీ వీరమాచనేని బంగారయ్య గతనెల 28న ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 80 సంవత్సరాలు.

ఆయన గత 34 దశాబ్దాలుగా ఇచ్చిన తోడ్పాటువల్ల వారి కుటుంబం కమ్యూనిస్టు కుటుంబంగా మారింది. వారి కుమారుడు డాక్టర్ తిలక్. కోడలు శ్రీమతి విమలాదేవి కమ్యూనిస్టు పార్టీకి, ప్రజా ఉద్యమాలకు తమ జీవితాలను అంకితం చేశారు.

ఆయన మృతి పట్ల కమ్యూనిస్టు పార్టీ ప్రగాఢ సంతాపాన్ని ప్రకటిస్తూ వారి కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలిపింది.

ఉపాధ్యాయులకు శ్రీ సుఖాడియా విజ్ఞప్తి

మద్రాసు, సెప్టెంబరు 6

జాతీయ లక్ష్యాలయిన స్వయంపోషణం, పౌష్టికాహారం, జాతీయ సాంస్కృతిక వారసత్వాలకు కట్టుబడి వుండాల్సిందిగా తమిళనాడు గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా నిన్న ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.

ఉపాధ్యాయ దినోత్సవాలలో పాల్గొంటూ యువకులలో కుల మత భాషాలను తొలగించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అన్నారు.

అధ్యాపకుల పాత్ర ప్రాముఖ్యతను గుర్తించి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధ్యాయుల ఆర్థిక పరిస్థితిని మెరుగు, సామాజిక ప్రతిష్ఠతను పెంపొందించేందుకు ప్రయత్నిస్తున్నాయని శ్రీ సుఖాడియా చెప్పారు

రాష్ట్రంలో ప్రధాని 20 అంశాల ఆర్థిక కార్యక్రమాల అమలులో అధ్యాపకుల భాగస్వామ్యాన్ని ఆయన ప్రశంసించారు.

తమిళనాడు విద్యాశాఖ కార్యదర్శి శ్రీ సి. తి రంగరాజన్ ప్రసంగిస్తూ విద్యావిధానం విజయవంతం కావడం అధ్యాపకుల కృషిపై ఆధారపడివుందన్నారు.

పత్రికలు

అర్హులైన సెకండరీ టీచర్లకు బి. ఇ. డి. పోస్టులు

మహాశయా:

తూర్పుగోదావరిజిల్లాలో జిల్లా పరిషత్ సమితి పరిధిలోగల పాఠశాలలలో రమారమి 300 మంది సెకండరీ గ్రేడు ఉపాధ్యాయులు బి. ఎ. బి. ఇడి మరియు యం. ఎ అర్హతలు పెంపొందించుకొని సెకండరీ స్కూలుపై పనిచేస్తూ రమారమి 10 సంవత్సరములనుండి బి. ఇ. డి. ప్రమోషను కొరకు ఎదురు చూస్తున్నారు. ఇటీవలే రాష్ట్రంలో రమారమి 3000 మందియున్నారు. వీరు అనేక కష్టనష్టముల కోర్చి చదువుకొన్నందుకు ప్రభుత్వములవారు తగిన విధముగా ప్రోత్సహించవలసియున్నది. కావున వీరు పనిచేస్తున్న సెకండరీ గ్రేడు పోస్టులను బి. ఇ. ఇడి కి అప్‌గ్రేడ్ చేస్తూ వీరికి ప్రమోషనుయిచ్చి ఉత్సాహపరచాలని ప్రభుత్వాన్ని కోరుకొంటున్నాను,

ఇట్లు,
కె. శేషావతారం,
కన్వీనర్,
తూర్పుగోదావరిజిల్లా జనరల్ సర్వీస్ గ్రాడ్యుయేట్ టీచర్స్ సంక్షేమకమిటీ.

లైట్లులేని "జన్ వేట్రాఫిక్" రోడ్డు

మహాశయా:

విజయనగరంలో ఆగస్టు 15నుండి 'జన్ వేట్రాఫిక్' అమలు జరుపబడుతున్న కొత్త రోడ్డులో లైట్లు లేవు. రోడ్డు గోతులతోనిండి వుంచి ప్రజలు చాలా యిబ్బంది పడుతున్నారు. రిక్షాలు, సైకిళ్ళు, పడవడంచాలా కష్టంగా ఉంది.

వెంటనే రోడ్డు బాగుచేయించి లైట్లు వేయించాలని మున్సిపల్ స్పెషల్ ఆఫీసరును కోరుతున్నాను.

ఇట్లు,
మొకర అప్పారావు
విజయనగరం.

ఉపాధ్యాయులకు కనీసం 2 'సి' లీవు లివ్వాలి

మహాశయా,

జి. హో. నెం. 749 ప్రకారం పాఠశాలలు 220 రోజులకు బదులుగా 210 రోజులు పని చేయవలసి వున్నది

కనుక ఉపాధ్యాయులకు ప్రభుత్వం లోగడ యిచ్చినవిగాక అదనంగా రెండు క్యాజువల్ లీవ్‌లు మంజూరుచేసి ఉత్తర్వు లివ్వాలని కోరుతున్నాను.

ఇట్లు,
అన్నవరపు రామబాబు,
ప్రదాపోపాధ్యాయుడు,
పట్టిక స్కూలు అవనిగడ్డ.

టెలిఫోన్ ఎక్స్ఛేంజి నూతన భవన ప్రారంభోత్సవం

నర్సాపురం లో

నర్సాపురం సెప్టెంబరు 6

పశ్చిమగోదావరిజిల్లా నర్సాపురం 10 వ వార్డులో 15 సంవత్సరాల క్రింద కొన్న స్థలంలో రు. 2 లక్షలతో ఆధునిక పద్ధతులతో నిర్మాణం చేసిన టెలిఫోను ఎక్స

కామ్రేడ్ ఉషాతాయి డాంగే

ప్రజలచేత కాణ (అక్కా) అని ఆప్యాయంగా పిలవబడే ఉషాతాయి 1898 జులై 16న, కొలాబా జిల్లాలోని వారణావిలో జన్మించింది. ఆమె కింకా ఆరేళ్ళు వచ్చీ రాకముందే ఆమె తండ్రి మరణించాడు. బాల్య వివాహానికి గురయిన ఉష అత్తగారింట అత్తా ఆడబడుచుల ఆనదానికి, అమానుషమయిన ఆరళ్ళకు గురిచేయ్యబడింది. ఆమె భర్త 1918 లో అంబులోగంలో మరణించాడు.

చదువు సంధ్యలులేని, అలా లేశమూలేని ఉషకు బ్రతుకు దైన్యానికి నెలవయింది అయితేనేం ఉషాతాయికి గల అసామాన్యమైన మానవికత ఆమెను ఆమెకు ఎడుగడ అయింది.

వైధవ్య వ్యవకూ, తనచుట్ట ప్రదర్శించబడే త్రౌన్యానికి ఆమె తలవంచలేదు ఆమె అత్తవారింటిని వదలిపెట్టి, బొంబాయిలోని తన బాబాయి గారింటికి చేరుకుంది. అక్కడ వుంటున్నప్పుడే ఆమెకు ఛాలో బాయి-యస్. ఎ. డాంగే సోదరి) అనే మరో వితంతువుతో పరిచయమయింది.

ఉషాతాయి బాబాయితో డాంగేకి కూడా పరిచయ ముండేది. డాంగే ఆయన ఇంటికి వెళ్ళి ఆయనతో రాజకీయాలు చర్చిస్తూ వుండేవాడు. అడపాదడపా ఉషాతాయి కూడా యీ చర్చల్లో పాల్గొంటూ వుండేది. ఈ చర్చల ద్వారానే ఆమె రాజకీయాలపట్లా, మార్క్సిజం వంకా ఆకర్షింప బడింది.

డి. కె కార్వే అనే సంఘ సంస్కర్త బొంబాయిలో స్త్రీలలో విద్యా వ్యాప్తికోసం హిందూస్థాన్ ఇన్ స్టిట్యూట్ అనే పిల్లల పాఠశాలను స్థాపించాడు. ఇంటివద్ద పనిపాటలే కుండా కూర్చోవడం ఇష్టంలేని ఉషాతాయి ఆ విద్యా సంస్థలో చేరి విద్యార్థినిగా చేసింది. అటు తరువాత నర్సుగా శిక్షణ పొందింది. శిక్షణానంతరం ఆమెకి కొన్నాళ్ళు పేదా పడన్‌లోను, అటు తర్వాత బొంబాయిలో కె. ఇ. ఎమ్. ఆస్పత్రిలోను పని చేసింది.

సుప్రసిద్ధమైన కాన్పూరు కుట్రకేసులో శిక్ష నుభవించి డాంగే తిరిగి వచ్చిన అనంతరం ఆయనా, ఉషా తాయీ పెళ్ళి చేసుకున్నారు. ఆ వివాహం ఒకానొక విముక్త వివాహంతుపుకీ, ఒక కమ్యూనిస్టుకీ మధ్య జరిగిన విప్లవాత్మక వివాహం. రిజిస్ట్రేషనుకి కేవలం అయిదు రూపాయలు మాత్రమే ఖర్చయింది. ఇద్దరు కమ్యూనిస్టులు-యస్. వి ఘాటే, ఎస్. ఎస్. మిరాజ్‌కరీలు-పెళ్ళికి రిజిస్టరులో సాక్షి సంతకాలు చేశారు.

డాంగే-ఉషాతాయిలకు ఇద్దరు కూతుళ్లు రోజా, షీలా ఉన్నారు. రోజాదేశ్ పాండే ట్రేడ్ యూనియన్ నాయకులు, కమ్యూనిస్టు పార్టీ జాతీయసమితి సభ్యులు హ్లా మెంబర సత్యరాజు. షీలా మాస్కోలో పని చేస్తోంది.

తమ వివాహానంతరం, డాంగే, ఉషాతాయిలు వాగూతాయాజీవాడీ ప్రాంతంలో ఉంటుండేవారు. అది బొంబాయిలోని తొలి కార్మికులు నివసించే ప్రాంతం. బొంబాయి కార్మిక వర్గంలో డాంగే జరిపే రాజకీయ ట్రేడ్ యూనియన్ కార్యకలాపాల్లో ఉషాతాయికూడా పాల్గొంటూండేది. కాన్పూరులో జరిగిన ఎ.ఐ.టి.యు.సి (అఖిల భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్) మహాసభలో ఉషాతాయి పాల్గొంది

చంకన బిడ్డతో పికెటింగులో ఉషాతాయి

తర్వాత కొద్ది కాలానికే, 1928 లో 6 నెలలపాటు జరిగిన బొంబాయి తొలి కార్మికుల సమ్మె ప్రారంభమైంది. డాంగే అరెస్టు చెయ్యబడ్డాడు. ఇరుకుల వలవురిలో బాటు, మీరట్ కుట్రకేసులో డాంగే విచారింపబడ్డాడు. డాంగే ప్రభృతుల నిర్బంధాన్ని నిరసించేందుకు జరిగిన సమావేశంలోనే ఉషాతాయి తన తొలి ప్రసంగం చేసింది. ఆ సమ్మెలో కార్మికులు విజయం పొందారు

తిరిగి 1929 లో బొంబాయి తొలి కార్మికులు సార్వత్రిక సమ్మె జరిపారు అప్పుడామె పోరాటంలో దూకి, డాంగే జైల్లో ఉన్న తరుణంలో కార్మికుల పోరాటానికి నాయకత్వం వహించింది చంకన బిడ్డ నెత్తుకొని ఆమె పికెటింగులో పాల్గొంది. ఆమె యూనియన్ నాయకురాలుగా సమ్మెకాలం ఉద్యమం పతాకస్థాయికి చేరుకున్న సమయంలో, 1929 మార్చి 18 న, పాపామియా, బాన్ మాదుతి అనే బొంబాయి కార్మికులిద్దరు బ్రిటిషు పాలకులచేత ఉరితీయబడ్డారు.

1934 లో మరో మారు బొంబాయి తొలి కార్మికులు సార్వత్రిక సమ్మె జరిపినపుడు కూడా, ఉషాతాయి అక్కడే వుండి వారికి నాయకత్వం వహించింది.

ఆ సమ్మె క్రమంలోనే బొంబాయి గిర్నీ కామ్‌గారీ యూనియన్ నాయకురాలిగా ఉషాతాయి అరెస్టు చెయ్యబడి, బొంబాయినుండి బయటకు పంపివేయబడింది.

డాంగేతోబాటు ఉషాతాయి వి. టి. యు తొలిమిల్లు కార్మికులమ్మెలోను, బొంబాయి కాంగ్రెసు మంత్రివర్గం చేసిన కార్మికవర్గ వ్యతిరేక బ్లాక్ బిల్లుకు నిరసనగా 1938 నవంబరు 7 న జరిగిన సార్వత్రిక సమ్మెలను 1939 లో జరిగిన యుద్ధవ్యతిరేక సమ్మెలను, 1940 లో కరువుభత్యంకోసం బొంబాయి తొలికార్మికులు జరిపిన సార్వత్రిక సమ్మెలను, 1946 లో భారత నావికుల సమ్మెకు సంఘీభావ పూర్వకంగా జరిగిన సమ్మెలోనూ ఉషాతాయి సముత్సాహంగా పాల్గొంది చివరిదాకా కూడా ఆమె గిర్నీకామ్‌గార్ యూనియన్ వారక కమిటీలో సభ్యురాలుగానే ఉంది

ఉషాతాయి అనేక వ్యాసాలు బైలుదేర నమభవించింది ఒకమారైతే దున్నబిడ్డగా వున్న తన రెండవకూతుర్ని తనతోబాటు తీసుకొని జైలులోనికి చేసింది

సంయుక్త మహారాష్ట్రంకోసం జరిగిన ఉద్యమంలోకూడా ఆమె పాల్గొంది. అయితే తరువారి సంవత్సరాల్లో ఆరోగ్యం క్షీణించిన కారణంగా ఆమె క్రియాశీల రాజకీయ కార్యకలాపాలను విరమించుకుంది. అయినా రాజకీయాల్లోమాత్రం ఆమె ఆసక్తి వదులుకోలేదు.

1960 లో "అయినా ఎవరు వింటారు రెండో" అనే పేర, ఉషాతాయి తన జీవిత వృత్తాంతాలను ప్రచురించి జన్మ నిచ్చినఅమ్మకి నాకు జీవిత మిచ్చిన కార్మికులకి" అంకితమిచ్చింది.

ఆగస్టు 23 న బొంబాయిలో కామ్రేడ్ ఉషాతాయి కన్నుమూసింది. అప్పటికామె వయస్సు 78 సంవత్సరాలు.

ఉషాతాయి శరీరం బొంబాయి గిర్నీ కామ్‌గారీ యూనియన్ కార్యాలయంలో ప్రజల దర్శనార్థం ఉంచబడింది. వేలాది కార్మికులు తమ ప్రియతమ నాయకురాలి వి అంతిమ దర్శనం చేసుకున్నారు.

వివిధ రాజకీయ పార్టీలు ట్రేడ్ యూనియన్ నాయకులు కూడా ఆమెలౌకికకాయానికి తమ గౌరవాంజలులు అర్పించారు. వారిలో బొంబాయి ప్రదేశ్ కాంగ్రెసు కమిటీ ఉపాధ్యక్షుడు గోదేవారీ, మంత్రి ప్రభాకర్ కుంటే, ఐ. యన్. టి, యు. సి నాయకుడు వసంతరావు హోషింగ్, లాల్ విషాన్ కి చెందిన భాను పాటక్, మార్క్సిస్టు పార్టీకి చెందిన కుమారే, సావంత్‌లు, సర్వశ్రామిక సంఘానికి చెందిన రామూ కులకర్ణిలు, కామ్రేడ్ ఉషాతాయికి తమ శ్రద్ధాంజలి ఘటించారు,

మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఎస్. బి చవాన్ తరపున ఉషాతాయి భౌతికకాయంపై పూలదండలు వెయ్యబడింది. ఎస్. బి చవాన్ కామ్రేడ్ డాంగేకి సంతాప సందేశం కూడా పంపారు.

కమ్యూనిస్టుపార్టీ ప్రధాన కార్యదర్శి కామ్రేడ్ పంద్రా రాజేశ్వరరావు తదితర నాయకులు కామ్రేడ్ డాంగేని కలవడానికి, తమ సానుభూతిని ప్రకటించారు.

కామ్రేడ్ ఉషాతాయి అంతిమ యాత్ర ఉదయం 9 గంటలకు ప్రారంభమై, సుమారు అర్ధరాత్రివేళ దాదర్ శ్మశానవాటికలో 15 వేల ప్రజల సమక్షంలో దహన సంస్కారం జరిగింది.

చితికి నిప్పంటించేందుకు ముందు ఉత్తేజకరమైన ప్రసంగంచేస్తూ డాంగే యిలా అన్నారు.

"ఏ ప్రజ కొందాను వినువీధుల్లో కెత్తి మున్ముందుకు సాగిపోండి తాలు ఏ లక్ష్యం కోసమైతే ముందుపీకన నిలబడి అవిరామంగా పోరాడిందో ఆ లక్ష్య సాధనకోసం-భారత దేశంలో మనం కలలుకనే, కార్మిక వర్గం కోరుకొనే సోషలిజం నిర్మాణంకోసం ఉద్యమిద్దాం. ఆమెకి అర్పించవలసిన నిజ శ్రద్ధాంజలి అదే."

కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి తరపున ఎస్. జి. సర్దేశాయి ఉషా తాయికి శ్రద్ధాంజలి ఘటిస్తూ, డాంగే జీవితంలో ఆమె ఒక మలియమైన శక్తియనీ, బొంబాయి కార్మిక వర్గోద్యమ నిమ్నోన్నతాల్లో కష్ట సుఖాల్లో డాంగేతోబాటు ఆమె కూడా మేడుసగదీరలా అడుగడుగునా నిలబడిందనీ అన్నాడు ఆమె మరణంవల్ల కామ్రేడ్ డాంగే జీవితంలో పూడ్చరాని శూన్యం ఏర్పడిందనీ, కార్మికోద్యమం ఒక మహా తార మానవతావాదిని కోల్పోయిందనీ సర్దేశాయి అన్నాడు.

పార్వర్డ్‌బ్లాక్‌కుప్రధాన కార్యదర్శి

హోల్డుల్కర్ రాజీనామా

కాంగ్రెస్‌లో చేరిక

బోపాల్, సెప్టెంబర్ 5

అఖిల భారత పార్వర్డుబ్లాక్ ప్రధాన కార్యదర్శి పదవినుండి, ప్రాథమిక సభ్యత్వం నుండి శ్రీ ఆర్. కె హోల్డుల్కర్ రాజీనామా చేశారు ఆయన గత 21 సంవత్సరాల నుండి పార్వర్డుబ్లాక్ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు

దేశాన్ని సోషలిజం దిశగా తీసుకు వెళ్ళడంలో పార్టీ వైఫల్యమయిందని, ప్రస్తుతం కాంగ్రెస్‌పార్టీ సోషలిజాన్ని అంగీకరించిందనడంవల్ల తమ భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు పార్టీ అధ్యక్షుడు శ్రీ పి. కె. ముక్కియ్యకేవర్‌కు వ్రాసిన లేఖలో తెలియజేశారు.

దేశంలో మితవాద జాతీయ వ్యతిరేక శక్తులను ఓడించేందుకు భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరవలసిందిగా ఆయన పార్వర్డుబ్లాక్ సభ్యులకు విజ్ఞప్తిచేశారు

ఎక్కువ పారిశ్రామిక కేంద్రాలు నెలకొల్పాలి

శ్రీ శర్మ వెల్లడి

మైసూరు, సెప్టెంబరు 6

అధికంగా వస్తువులుమార్కెట్‌లో ప్రవేశపెట్టేందుకు ప్రత్యేకించి ప్రజల వినియోగానికి అవసరమైనవస్తువులుఉత్పత్తి చేసేందుకు, 20 అంశాల అర్థిక కార్యక్రమంలో భాగంగా ఎక్కువ పారిశ్రామిక కేంద్రాలలో త్వరితంగా నెలకొల్పాలని రాష్ట్రప్రభుత్వాలకు, కార్పొరేషన్లకు కేంద్ర పారిశ్రామికరంగ స్టేట్ మంత్రి శ్రీ ఎ. పి. శర్మ సూచించారు.

పారిశ్రామిక కేంద్రాలు ఎక్కువ నెలకొల్పడంలో ప్రధాన ఉద్దేశ్యం. చిన్నతరహా యూనిట్లకు మంచి పోకడ్యాలను కలిగచేసేందుకేనని ఆయన అన్నారు. అంతేగాకుండా నీరు, విద్యుత్, ఒకే వర్కుషాపు ఉండటం వలన చిన్న పరిశ్రమలకు పెట్టుబడులు ఇవ్వబడి ఉండడు. వీటికొరకు చిన్న యూనిట్లు నెలకొల్పేకాలం కలిసి వస్తుంది. నేరుగా ఉత్పత్తిని త్వరగా ప్రారంభించేందుకు అవకాశంకలుగుతుందనిఆయనచెప్పారు

ఆయన మొన్న యిక్కడ రాష్ట్రస్థాయి పారిశ్రామిక కేంద్రానికి ప్రారంభోత్సవం చేస్తూ పై విషయం తెలిపారు.

1955 నుండి నాల్గవ ప్రణాళికాంతం వరకు పారిశ్రామిక కేంద్రాల నమకంకింద కేంద్ర ప్రభుత్వం రు. 53.94 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. రాష్ట్రప్రభుత్వాలు, బ్యాంకులు, ఇతర అర్థిక సహాయ సంస్థలు ఖర్చుచేసిన మొత్తంపైన పేర్కొన్నదానిలో కలియలేదు. ఇంతవరకు 649 పారిశ్రామిక కేంద్రాలు పూర్తి అయ్యాయని మరో 90 నిర్మాణ దశలో ఉన్నాయని ఆయన చెప్పారు.

తండ్రిని చంపిన తనయుడు

పాల్ఘాట్, సెప్టెంబరు 5

పాల్ఘాట్‌జిల్లా కడుకంపాళం గ్రామంలో తండ్రిని తనయుడు హత్యచేసిన సంగతి తెలియవచ్చింది.

భూమి తగాదా సందర్భంగా 65 సంవత్సరాల వయస్సుగల తండ్రిని 45 వ పడ్డరాల వయస్సుగల తనయుడు హత్యచేసినట్లు పోలీసులు చెప్పారు.

ఆంధ్రప్రదేశ్‌లో నాలుగు విత్తనాల ప్రాజెక్టులు: ప్రపంచ బ్యాంకు సాయంతో

కరీంనగర్, సెప్టెంబరు 5

రైతులకుధాన్యరకాల విత్తనాలు లభ్యం అయ్యేలా చూడటానికిగాను ప్రపంచ బ్యాంకు సహాయంతో దేశంలో నూతనంగా నాలుగు విత్తనాల అభివృద్ధి ప్రాజెక్టులు ఏర్పాటుకు కేంద్రం ఆమోదం తెలియజేసింది.

ఆంధ్రప్రదేశ్ హరియానా, పంజాబ్. కర్నాటక రాష్ట్రాలలో వీటిని ఏర్పాటు చేస్తారని హరియానా వ్యవసాయశాఖ డైరెక్టర్ నేడు తెలియచేశారు. ఈ ప్రాజెక్టుల ఏర్పాటుకు సరళమైన వడ్డీరేటులో సహాయం చేయటానికి ప్రపంచ బ్యాంకు అంగీకరించిందని చెప్పారు.

వ్యవసాయ అభివృద్ధి విధానం

జాతీయ సదస్సు సిఫార్సులు

బెంగుళూరు, సెప్టెంబరు6

కొరత సంవత్సరాల అవసరాలను తీర్చేందుకు, ఆహార ధాన్యాల దిగుమతి అవసరాలను అరికట్టేందుకు ఆహార నిల్వలను సమకూర్చడం మొత్తం దేశ వ్యవసాయ అభివృద్ధిలో ముఖ్యమైన విధానంగా పుండాలని మూడు రోజుల పాటు ఇక్కడ జరిగిన జాతీయ సదస్సు పేర్కొంది.

ఆహార ధాన్యాల స్టోరేజి, నిర్వహణపై ఆహార శాస్త్రవేత్తలు, సాంకేతిక వేత్తల అభిప్రాయాలు ఏర్పాటు చేసిన సదస్సు నిన్న యిక్కడ ముగిసింది. సదస్సును వ్యవసాయశాఖమంత్రి శ్రీ జగజీవన్‌రామ్ ప్రారంభించారు.

వ్యవసాయదారునికి మార్కెట్‌లో వడ్డీరేటు తగ్గించేట్లు చూడటం భారతవ్యవసాయ వడ్డీ ఉత్పాదకతను మెరుగుపరిచేలక్ష్యంతో సంపన్న వ్యవస్థ వుండేట్లు చూడటం వ్యవసాయ విధాన ప్రాథమిక లక్ష్యంగా వుండాలని సదస్సు అనంతరం విడుదలచేయబడిన ఒక ప్రకటనలో తెలియచేయబడింది.

ఇందుకు గాను ఆహారనిల్వలను పెంచే కార్యక్రమాలకు వడ్డీరేటు తగ్గింపు సంధానం చేయాలని, వ్యవసాయ సీజన్‌కు ముందుగానే వడ్డీరేటును ప్రకటించాలని సదస్సు సిఫార్సు జేసింది.

అనుకూల వాతావరణ పరిస్థితులలో వడ్డీరేటు విధానంక్రింద పేరేరంబడిన ఆహారధాన్యాల ప్రమాణాలను తిప్పివేయాలని సూచించింది.

ఆహారనిల్వల పేరేరణలో రైతులకు ప్రోత్సహమిచ్చేందుకుగాను ఉన్నత ప్రమాణంగల ధాన్యానికి ప్రీమియం ధరను ఇవ్వాలని పేర్కొంది

పంజాబ్‌కు కేంద్ర బృందం

లూధియానా, సెప్టెంబరు 6

అమృత్‌సర్, ఫిరోజ్‌పూర్ తదితర జిల్లాల్లో భారీవర్షాలవల్ల జరిగిన నష్టాలను అంచనా కట్టేందుకుగాను పంజాబ్‌కు కేంద్ర అధ్యయన బృందాన్ని పంపడానికి ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ నిర్ణయించారు.

పంజాబ్ ముఖ్యమంత్రి విన్న ఇక్కడ విలేకరులతో పై విషయం అన్నారు.

భారీ వర్షాలవల్ల రాష్ట్రంలో మొత్తం 36 కోట్ల మేరకు నష్టం జరిగిందని ఆయన తెలిపారు.

మీసాతెచ్చినతంటా

కలకత్తా సెప్టెంబరు 5

హౌరా స్టేషన్‌లో ప్రయాణీకులను దిబ్బుకోసం వేధిస్తున్న నలుగురు పోలీసులకు హౌరా కోర్టు మేజిస్ట్రేట్ జైలు శిక్షలువిధించారు.

మీసా కింద అరెస్టు చేస్తామంటూ ఇరువురి ప్రయాణీకులను వారు బెదిరించారని రైల్వే పోలీసు ప్రతినిధి తెలిపారు.

పోలీసు బెదిరింపులకు వారు భయపడి నాలుగు వేలు చెల్లించారని అనంతరం మేజిస్ట్రేట్‌వద్ద ఈ విషయం ఫిర్యాదు చేయగా అసలు విషయం వెల్లడయిందని ఆ ప్రతినిధి తెలిపారు.

పాలస్తీనాలో చచ్చినఎలుక

కాకినాడ, సెప్టెంబరు 6

స్థానిక దేవాలయం వీధి పాలబూత్‌లో ప్రభుత్వ పాలపరపరవారి పేరువేయబడిన పాలపీపాలో ఒక చచ్చిన ఎలుక కనిపించినది. గతనెల 30 వ తేదీ సాయంత్రం ఒక వివియోగదారుడు తనకు యిచ్చిన పాలపీపాలో ఏదో నల్లగా కనవడుటచే తిమకో విరాకరించాడు అందుకు పాలు పరపరా చేసే ఆమె ఆ పీపా పేలుతీసి తాళిగిన్నెలో పాలను వంచగా ఒక చచ్చిన ఎలుక పాలతోపాటు గిన్నెలో పడింది. ఈ దృశ్యాన్ని చూచిన మిగిలిన వినియోగదారులు పాలు తీసుకోకుండా వెళ్ళిపోయారు.

ఇలాంటి అవకతవకలు యిక ముందు జరగకుండా చూడవలసి ప్రభుత్వాన్ని కోరుతూ పట్టణ విద్యార్థి వేద సమితి, పట్టణమహిళాసంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశాయి.

(వి. వి.)

మరో 100 గ్రామాల విద్యుదీకరణ

ఖమ్మం జిల్లాలో ఈ సంవత్సరం

భద్రాచలం, సెప్టెంబర్ 5

ఈ సంవత్సరాంతంలోగా జిల్లాలో అదనంగా మరో 100 గ్రామాలను విద్యుదీకరణ చేయటం జరుగుతుందని ఖమ్మం జిల్లా కలెక్టర్ శ్రీ పి.వి.ఆర్.కె ప్రసాద్ నేడిక్కడ చెప్పారు.

ఈ సంవత్సరం ఇప్పటికి 45 గ్రామాలు విద్యుదీకరణ చేయబడ్డాయి.

అధికంగా ఎరువులను వినియోగించటం ద్వారా పరదలవల్ల పంటలు దెబ్బతినకుండా చూడవలసిందిగా ఆయన రైతులనుకోరారు. పరదలకు గురైన గ్రామాలో మామూలు పరిస్థితిని పరిశీలించేందుకు అన్ని చర్యలు తీసుకోబడ్డాయని ఆయన చెప్పారు.

గృహ నిర్మాణంలో పొదుపుకై ఆధునిక సాంకేతిక పద్ధతులు

పరిశీలనకు ఈ నెల 14 న ఉన్నతస్థాయి సమావేశం

మద్రాసు, సెప్టెంబరు 6

అదునాతన సాంకేతిక పద్ధతులను అనుసరించి పొదుపుతో గృహ నిర్మాణాల కొనసాగించే విషయాన్ని పరిశీలించటకు కేంద్ర ప్రభుత్వం గృహ నిర్మాణ సంస్థల సమావేశాన్ని సెప్టెంబర్ 14 న ఢిల్లీలో ఏర్పాటు చేస్తున్నదనీ.

వివిధ వడ్డీరేటులు అవలంబించడంవల్ల కనీసం 10 నుండి 15 శాతం ఖర్చును తగ్గించివేస్తున్నట్లు కేంద్ర గృహ నిర్మాణ శాఖ సేటే మంత్రి శ్రీ హెచ్. కె. యార్, భగత్ నేడిక్కడ పత్రికా విలేకరులకు తెలియచేశారు.

గృహ నిర్మాణ విషయంలో పొదుపు పాటించడం జాతీయ గృహనిర్మాణ విధానంలో ప్రధాన అంశమని. సాధ్యమైనంత ఖర్చు తగ్గించుటకు ప్రభుత్వం కృత నిశ్చయంతో వుందని అన్నారు.

తీవ్రంగావున్న గృహ వసతి సమస్యను పరిష్కరించుటకు పౌరులు, ప్రభుత్వరంగ సంస్థలు, పారిశ్రామిక రంగం, బ్యాంకులు ప్రతిత్వం పూనుకొనవలసి మార్గమని ఆయన అన్నారు.

జాతీయ గృహనిర్మాణ సంస్థ రూపొందించి, కొత్తతరహా గ్రామీణ గృహాలను నిర్మించాలని గృహనిర్మాణ, పట్టణాభివృద్ధి సంస్థ తలపెట్టిందని తెలియచేశారు.

ఈ గృహాలు ప్రతిపాదించిన ఎనిమిది చేసిన గ్రామాల్లో నిర్మించ బడతాయని, అవి మొత్తం రాష్ట్రానికి సమానాలు ఉపయోగపడతాయని తెల్పారు.

ఆ ఇళ్ళ వ్యయం ఒక వేయి - 3 వేల మధ్య వుంటాయని అంతకా వేయడం జరిగిందని అన్నారు.

శ్రీధరన్ తమిళనాడు ఉన్నతాధికారులతో చర్చలు జరిపారు.

ఇళ్ళస్థలాలు కేటాయించ బడినవారు ఏ మేరకు గృహాలు నిర్మించిందీ అదనపు తయారు చేయాలని అధికారులను ఆయన కోరారు.

తమిళనాడులో రాష్ట్రపతి పాలనాకాలంలో ప్రతి నెలా సగటున 18 వేల ఇళ్ళస్థలాలు పంపిణీ చేయడంవల్ల ఆయన సంతృప్తి వెలిబుచ్చారు.

శ్రీ బాపిరాజు మృతి

రాజమండ్రి, సెప్టెంబరు 5

ఆంధ్రప్రదేశ్ పౌర అకాడమీ ఉపాధ్యక్షులు, పౌరోగ్రసిలో అంతర్జాతీయ అవార్డు గ్రహీత అయిన శ్రీ జాదేవు బాపిరాజు గత రాత్రి ఇక్కడ మరణించారు.

భారత పరిశ్రమల పట్ల అమెరికా-సంస్థల ఆసక్తి

న్యూయార్కు, సెప్టెంబరు 6

బారత్‌లోని అనేక పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టేందుకు అమెరికా సంస్థలు ఆసక్తితో వున్నాయని భారత్ అమెరికా వాణిజ్యవేత్తల సలహా మండలి అధ్యక్షుడు ఆలెవిల్ ప్రీమన్ అన్నారు.

ప్రస్తుత బడ్జెట్, భారత ప్రభుత్వ నూతన విధానాలు పరిధిలో ఉన్నాయనీ, అయితే నేటి ఉత్పాదక యత్నాన్ని మరింత పెంచవచ్చునని చెప్పారు

ఇక్కడి వతిక "ట్రాన్స్-ఇండియా"కు ఆయన ఇంటర్వ్యూ ఇచ్చారు.

వ్యవసాయాభివృద్ధిలో నూతన దిశలను హర్షిస్తూ ఈ రంగంలో కేంద్రీకరించవలసిన అవసరం ఉందని చెప్పారు.

భారత్‌లో ఇతరుల కంటే అమెరికా సంస్థలకు ఆసక్తిగల విశిష్ట రంగాలగురించి ప్రశ్నించగా అన్నిటిపైనా తమ ఆసక్తి ఉందన్నారు గత ఫిబ్రవరిలో భారత్ వెళ్ళినపుడు తనకు మంచి స్వాగతం లభించిందని చెప్పారు.

అత్యున్నతస్థాయిలోని ప్రభుత్వాధికారుల ఎంతో ఆదరం, మర్యాద కనబరిచారు. అమెరికా వాణిజ్యరంగ నాయకుల అభిప్రాయం తెలుసుకునేందుకు చిత్తశుద్ధితో ప్రయత్నిస్తున్నట్లు కనిపించారుఅనిచెప్పారు.

కిసింగర్ యాత్రలపై అనుమానాలు

వైరోబీ, సెప్టెంబరు 6

నాంబియా స్వాతంత్ర్యంపై అమెరికా విదేశాంగమంత్రి కిసింగర్ దౌత్య యత్నాలపట్ల తనకు "అనుమానా"లున్నాయని నాంబియాపై జరాన కమిషనర్ సీన్ మెక్‌బ్రైడ్ అన్నారు.

నైరోబీ విమానాశ్రయం వద్దకాగోస్టిలో విన్న ఆయన మాట్లాడారు: "నాంబియా విషయం కిసింజర్ "క్వారీ"తో సేదుగా చర్చలు సాగించేందుకు జాన్‌టర్నర్‌ను కిసింగర్ ఒప్పిస్తే మంచిది

"నాంబియాపాడు లేకుండా తర్వలో పురోగమించడం అమెరికా విదేశాంగ మంత్రికి అసాధ్యం" అన్నారు.

నాంబియాపై శాంతియుత పరిష్కారానికి అవకాశం ఇదేనని, దక్షిణాఫ్రికాతో ప్రత్యక్ష చర్చల్లో పాల్గొనేందుకు నాంబియా ప్రజల అధికార ప్రతినిధి స్వాపోకు అవకాశం యివ్వాలని మెక్‌బ్రైడ్ చెప్పారు.

ఐదు "యుద్ధరంగ రాజ్యాల" రాజ్యాలు నాంబియా రాజధాని విండ్ హోక్ పలాంలో జరుపుతున్న సమావేశాన్ని ప్రస్తావించగా "నాంబియా వ్యవహారాలలో సంబంధం వున్న ఆఫ్రికా నాయకుల అతి ముఖ్య సమావేశం" అని వ్యాఖ్యానించాడు.

కిసింగర్ చర్చలపై మతాధికారి ఖండన

మనరోవియా, సెప్టెంబరు 6

జార్జిటౌన్ కిసింగర్ టిర్టర్ చర్చలను నైరోబీలో ఆఫ్రికా చర్చల మండలి అధ్యక్షుడు సేనన్ బర్నెన్‌కార్ విన్న ఖండించారు.

మతబోధ సందర్భంగా మాట్లాడుతూ దక్షిణాఫ్రికాలో "కాలం మనవైపున వుంది సమయం ఆసన్నమవుతోంది" అన్నారు.

జార్జ్ మంతలాను ప్రస్తావిస్తూ "దక్షిణాఫ్రికా నిర్బంధ విష్టలాన్ని ఎలా నాశనం చేయాలా అని అటు శత్రువూ, మరోవాదించే వాడూ కలిసి జార్జిటౌన్ మంతలాలాడుతుంటే ఆఫ్రికా నిద్రపోదు" అన్నారు.

ఏనోచెట్ ప్రభుత్వంతో మావోవాదుల సయోధ్య

మాస్కో, సెప్టెంబరు 6

"మావోవాదులూ, ఏనోచెట్ హాంకముతాకూ మధ్య సంకోచి వున్న సయోధ్య మావోవాదులు, చైనా ప్రజల ప్రయోజనాలకూ, శాంతి, కోషలింగ ప్రయోజనాలకు దోహదం చేయడంలో ఎంత దూరం వెళ్ళారో తెలుసుకోవడానికి మరో నిదర్శనం" అని 'ప్రావ్దా'పత్రికలో మిఖైల్ జార్జియేవ్ రాశాడు.

ఈ సరిహద్దుతగవు ప్రభుత్వంతో చైనా పాలకులు భారీ వాణిజ్య ఒప్పందాలు చేసుకున్నారు. ఆ ప్రభుత్వం అర్థికంగా కూలిపోకుండా రక్షించే విముక్తం దానికి విదేశీ ద్రవ్య రుణాలను మంజూరు చేశారు. ఒక్క 1975 లోనే మావోవాదులు ఏనోచెట్ ముతాకు 55 మిలియన్ల డాలర్లను మంజూరు చేశారు.

ప్రధానంగా అయుధాల కొనుగోలుకోసం యీ ఫానిస్టు పైనిక ముఠా మావోగారి నుండి కొత్తగా మరో 100 మిలియను డాలర్లు రుణాన్ని పొందనున్నది. ఈ డబ్బు చీనీ ప్రజలను కాలరాస్తూవున్న హంతక ముఠా తన భయానక హింసాకాండను ఉధృతం చేయడానికి ఉపకరిస్తుందని జార్జియేవ్ విశదీకరించాడు,

అపహరించబడిన బాలుని మృతదేహం లభ్యం

హైదరాబాద్, సెప్టెంబర్ 5

గత బుధవారంనాడు అపహరించబడిన స్థానిక వ్యాపారస్తుని ఐదేళ్ళ వయస్సుగల కుమారుని మృతదేహం మహబూబ్‌నగర్ జిల్లాలోని షాద్‌నగర్ పోలీసుస్టేషన్ ప్రాంతంలో కనుగొనబడింది.

స్థానిక వ్యాపారి శ్రీ హరికిషన్ బియానీ తన కుమారుడు శ్యామ్ స్కూలుకు వెళ్ళగా అపహరించబడినాడని సెప్టెంబర్ ఒకటవ తేదీన పోలీసులకు ఫిర్యాదుచేశారు. బాలుని తిరిగి అప్పగించేందుకు కొంత డబ్బును చెల్లించవలసిందిగా దుండగులు ఆ వ్యాపారస్తుడిని ఫోన్‌లో కోరారు

మృతదేహాన్ని నేడు పోలీసులు ఆ బాలుని తల్లిదండ్రులకు అప్పగించారు. దుండగుల కోసం పోలీసులు గాలిస్తున్నారు

రవాణా ఛార్జీల సమానత్వంపై

ద్వైపాక్షిక ఒప్పందాలు

శ్రీ త్రివేది వివరణ

విశాఖపట్నం, సెప్టెంబరు 5

సోవియట్ యూనియన్ తూర్పు ఐ. రా. సా దేశాలతో కుదుర్చుకున్న ఒప్పందాల మాదిరిగానే కొన్ని ఐ. రా. సా. దేశాలలో రవాణా ఛార్జీల సమానత్వంపై ద్వైపాక్షిక ఒప్పందాలను కుదుర్చుకోవాలని ప్రభుత్వం భావిస్తున్నట్లు కేంద్ర నౌకా, రవాణా శాఖ స్టేట్ మంత్రి శ్రీ హెచ్. యన్. త్రివేది నేడిక్కడ తెలియ చేశారు.

బొంబాయిలోని ఒక ప్రైవేట్ సంస్థకు అప్పగించనున్న "యం. వి జగ్‌దర్శ్" నౌక పై విలేకరులతో మాట్లాడుతూ సోవియట్ యూనియన్, తూర్పుజర్మనీ, పోలాండ్, రుమేనియాలనుండి రవాణా ఆదాయంలో సమానత్వాన్ని భారత్ సాధించిందన్నారు.

గత సంవత్సరం సంతకాలు చేయబడిన ఒప్పందం పొడిగింపుకు సంబంధించి పాక్ ప్రతినిధివర్గం రాక కోసం ప్రభుత్వం వేచి చూస్తున్నదని ఆయన తెలిపారు

దేశంలోని షిప్‌యార్డుల ఆధునీకరణవల్ల ప్రభుత్వం శాగ్రత్త వహించగలదని, ఇక్కడ హిందూస్థాన్ షిప్‌యార్డులో రు 2 కోట్ల వ్యయ తో "బిల్డింగ్ డాక్"ను ఏర్పరచాలని ప్రభుత్వం భావిస్తున్నదని ఆయన చెప్పారు.

6 గురు వ్యాపారుల అరెస్ట్

పాట్నా, సెప్టెంబరు 5

గత వారంలో పూర్ణియాజిల్లాలో దేశ రక్షణచట్టం, అత్యవసర వస్తువుల చట్టం క్రింద కనీసం 6 గురు వ్యాపారులను అరెస్టు చేసినట్లు, 15 కేసులను నమోదు చేసినట్లు అధికారవర్గాలు తెలిపాయి

ధరల పెరుగుదలను అరికట్టేందుకు అత్యవసర వస్తువులు లభ్యమయ్యేట్లు చూసేందుకు చేపట్టిన ప్రత్యేక ఉద్యమ సందర్భంగా ఈ అరెస్టులు జరిగాయి.

పాలస్తీనా విముక్తి సంస్థ ఖండన

డచ్ విమానాన్ని బలవంతంగా మళ్ళించడం చాలా హేయమైన దుర్యవర్తన పాలస్తీనా విముక్తి సంస్థ నేడు ఖండించింది.

పాలస్తీనా విముక్తి సంస్థ కైరో కార్యాలయం అధినేత విమానాలను బలవంతంగా మళ్ళించడానికి

ప్రజల ఆలోచనా వైఖరిలో మార్పులకు దోహదంచేసే ప్రాథమిక విద్యలు

ఉపాధ్యాయ దినోత్సవ మహాసభలో శ్రీమతి గాంధి ఉద్ఘాటన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

రాష్ట్రాంగంలో చేర్చబడిన ప్రాథమిక విద్యలు ప్రజల ఆలోచనలలో వైఖరులలో మార్పులు తేవడానికి, శాంతియుత విప్లవాన్ని సాధించేందుకు తోడ్పడతాయని ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పేర్కొన్నారు.

అనేక దేశాల రాష్ట్రాంగాలలో ప్రాథమిక విద్యలు పొందువరకుమాత్రమే. మనదేశంలో మాత్రమే ప్రాథమిక పాఠ్యులు తప్ప విద్యలు లేవు ప్రాథమిక పాఠ్యులతో పాటు విద్యలు పొందాలని మహాత్మాగాంధి ఎప్పుడూ చెప్పేవారు. ప్రస్తుతం రాష్ట్రాంగంలో కొన్ని ప్రాథమిక విద్యలను పొందువరచాలని ప్రతిపాదించాం అని శ్రీమతి గాంధి అన్నారు.

ఉపాధ్యాయుల దినోత్సవ మహాసభకు హాజరైన అధ్యాపకులు, విద్యా వేత్తల మద్దతించి ప్రసంగిస్తూ "విద్యార్థులు, ఉపాధ్యాయులు, యితర పౌరులు ఈ విద్యలను గుర్తిస్తే వారి ఆలోచన, వైఖరులలో మార్పులు రావచ్చు' అని ఆమె చెప్పారు.

ఈ విద్యలను రాష్ట్రాంగంలో చేర్చడం వల్ల మాత్రమే ఏమి లాభం చేకూరుతుంది అని కొందరు ప్రజలు ప్రశ్నిస్తున్నారు. యిలా చేర్చడంవల్లమాత్రమే ప్రతి వ్యక్తిని మార్పులేమన్నది నిజం. కాని ప్రతి వ్యక్తి ఈ విద్యలను జ్ఞప్తిలో వుంచుకుంటే ప్రజల వైఖరులలో మార్పులు తీసుకొనివారవడం జరగవచ్చు.

ప్రతిపాదించిన ప్రాథమిక విద్యలలో వివరదయిన సమస్త వ్యక్తులందరి, ఉమ్మడి కార్యకలాపాలు వృద్ధి మోతమంగా వుండేందుకు ప్రజలందరు ప్రయత్నించాలన్న అంశానికి కాని వ్యక్తిగతంగా అత్యంత ప్రాధాన్యత నిస్తున్నట్లు శ్రీమతి గాంధి చెప్పారు.

దీనివల్ల ప్రజలందరూ దేశాన్ని అభివృద్ధి చేసేందుకు ప్రయత్నిస్తారు. దేశ ప్రతిష్ఠమ పాపాన్ని అంత రంతలుగా పెంపొందించేందుకు ప్రయత్నిస్తారు. విద్య లేదా యితర ఏకరంగంలో వెయినా మనం దానిని ఎంతవరకు చేరాం అని మనం అలోచించుకోవాలి.

అంతర్జాతీయ రంగంలో భారత ప్రతిష్ఠ, హోదా ఎలా పెంపొందుతుందని కూడా మనం అలోచించాలి. ఇవన్నీ దేశ భవిష్యత్తుమ మెరుగు పడుతాయి అని శ్రీమతి గాంధి చెప్పారు.

నూతన ఆర్థిక కార్యక్రమం కేవలం ఏదో ఒక పార్టీకి సంబంధించింది కాదు, దేశ భవిష్యత్తుమ మెరుగుపరిచేందుకు భవిష్యత్తులో యిబ్బందులను తగ్గించేందుకు వుద్దేశించబడింది. అందువల్ల ఈ కార్యక్రమం అమలులో సహాయపడాలని అధ్యాపకులకు ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమాల అమలులో సహాయ పడడంకంటే దేశానికి సేవచేయడంలో మరో ముఖ్యమైన అంశం వుండలేదు.

మాజీ రాష్ట్రపతి జన్మదినోత్సవాన్ని ఉపాధ్యాయ దినంగా జరపడం సముచితమని ఎందుకంటే ఆయన గొప్ప అధ్యాపకుడు.

దేశనిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ప్రాముఖ్యతను వివరిస్తూ దేశభవిష్యత్తు నిర్మించడాన్ని యువకులు అలోచనలు మలచగల్గిన అధ్యాపకులకు సమాజంలో అత్యున్నత స్థానం యివ్వాలని ప్రభుత్వం కోరుతున్నారు.

భారత్‌లాంటి పెద్ద దేశంలో సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. ఎన్నో మంచి పర్యలు తీసుకోకపోతే అధ్యాపక రంగంలోని సమస్యలను పూర్తిగా పరిష్కరించడం సాధ్యంకాదు.

రెండు సంవత్సరాల క్రితం భారత్ ఎన్నో సమస్యలను ఎదుర్కొన్నప్పుడు ప్రజల సహకారోపేతంగా అధ్యాపకులను ఎదుర్కొన్నారు. ప్రజల ధైర్యం, సాహసం వల్లనే దేశం ఆందకారబందురమైన పరిస్థితి నుండి కొంతవరకు బయటపడగల్గింది అని శ్రీమతి గాంధీ చెప్పారు.

విద్యావిధానంలో మార్పు అవశ్యకత

ప్రస్తుత విద్యావ్యవస్థవల్ల కొంతమందికి మాత్రమే లాభం చేకూరుతున్నందువల్ల దానిని మార్చవలసిన అవశ్యకతవుంది. కొంతమంది విద్యావేత్తలు కనీసం విరక్త రాష్ట్రాలుకూడా చేయని పనులు చేస్తున్నారు. తమకు విద్యనేర్పిన దేశంపట్ల కృతజ్ఞత కలిగి వుండాలని వారు అనుకోకుండా ఎక్కువ సంపాదించేందుకు విదేశాలకు వెళ్తున్నారు. ఇలాంటి వారి స్వదేశాన్ని విమర్శించమని కోరినా వారు తిరస్కరించరు. అని శ్రీమతి గాంధి విమర్శించారు.

నూతన భారత్‌ను ఏర్పాటుచేసేందుకు అధ్యాపకులు గణనీయమైన సహాయం చేస్తారన్న ఆశాభావాన్ని ఆమె వ్యక్తం చేశారు.

జాతీయ విద్యా పరిశోధన, శిక్షణా సంస్థలు వెలువరించే మాసపత్రిక "పైన్మరీ టీచర్" మొదటి సంచికను ఆమె విడుదల చేశారు.

ప్రధాని శ్రీమతి గాంధికి స్వాగతం చెబుతూ కేంద్ర విద్యామంత్రి ప్రొఫెసర్ నూరుల్ హసన్ రాష్ట్రాంగంలో పొందు పరచబడలిన ప్రాథమిక విద్యలను యువకులలోనికి అధ్యాపకులు తీసుకు వెళ్ళాలన్నారు.

కేంద్ర విద్యాశాఖ డిప్యూటి మంత్రి శ్రీ డి. పి. యాదవ్, ఢిల్లీ చీఫ్‌ఎగ్జిక్యూటివ్ కౌన్సిలర్ శ్రీ రాధారమణ్‌లు ప్రసంగించారు.

"నాకుమంచి అధ్యాపకుడు"

తనకు అధ్యాపకులతోగల సంబంధాలను వివరిస్తూ నాకు అనేకమంది అధ్యాపకులలో మంచిసంబంధాలుండడం నా అదృష్టం కావచ్చునని శ్రీమతిగాంధీ అన్నారు.

కాని వారందరిలోనికి మంచి అధ్యాపకుడు తన తండ్రి జవహర్‌లాల్ నెహ్రూ మాత్రమేనని ఆమె చెప్పారు. ఆయన చెప్పిన అనేక పాఠాలలో ముఖ్యమైనది ప్రతి మానవుడు తన జీవితమంతా యితరులమంది పర్యుకోవాలన్నదేనని శ్రీమతి గాంధీ చెప్పారు.

ఈ వైఖరిని తమవిద్యార్థులలో పెంపొందించేందుకు కృషి చేయడమే అధ్యాపకుల వైఖరిగా వుండాలని ఆమె చెప్పారు.

కుటుంబనియంత్రణపై పుకార్లు : ప్రధాని ఖండన

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

స్వార్థ ప్రయోజనాలకోసం కొన్ని శక్తులు కుటుంబ నియంత్రణ, ఇతర కార్యక్రమాల ఎడల ప్రజల్లో అపోహలు సృష్టించడాన్ని ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి నేడు ఖండించారు.

ఇంతకు ముందు అనుకొన్నవి, ఇంతవరకు అమలు పరచని కొన్ని కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని, అందులో ఒకటి కుటుంబ నియంత్రణకార్యక్రమమని ఆమె అన్నారు.

ఉపాధ్యాయుల సభలో ఆమె ప్రసంగిస్తూ జనాభా పెరుగుదలను అరికట్టడం తక్షణ అవసరమని, జనాభా పెరిగినట్లయితే ప్రజలంతా ఎక్కడ నివసిస్తారని మహాభారతంలో కూడా చెప్పినట్లు అధ్యాపకోపాధ్యాయే, పలువురు సంస్కృత పండితులు తెల్పారని ఆమె అన్నారు.

అయితే కొన్నిశక్తులు దేశ భవిష్యత్తు లేక వర్తమాన పరిస్థితులను లెక్కచేయకుండా తమ స్వార్థప్రయోజనాలకోసం పరిస్థితి దుర్వినియోగించుకోవడానికి కుటుంబ నియంత్రణ ఇతర కార్యక్రమాలపై పుకార్లు లేవదీస్తున్నారని ఆమె అన్నారు.

ఒక పెద్ద కార్యక్రమం ప్రారంభించినప్పుడు కొంత దుర్వినియోగం జరగవచ్చు. కొంతమంది తప్పులు చేయవచ్చు' అయితే మరికొంతమంది ఉద్దేశపూర్వకంగా అడంకాలు కల్పిస్తువుంటారని అని ఆమె అన్నారు.

పోలీసులమని చెప్పుకొని కొంతమంది ఈ కార్యక్రమాలవిషయంలో ప్రజలను భయపెట్టడానికి ప్రయత్నించగా పట్టుకోవడం జరిగిందని, వారికి పోలీసులకూ ఎలాంటి సంబంధం లేదని ఆమె నొక్కి చెప్పారు.

ఈ కార్యక్రమాల అమలులో సహాయ పడడంకంటే దేశానికి సేవచేయడంలో మరో ముఖ్యమైన అంశం వుండలేదు.

భారత్‌కు బంగ్లా ప్రతినిధివర్గం

ఢాకా సెప్టెంబర్ 5

భారత, బ్రిటన్, అఫ్ఘనిస్తాన్, బర్మా, నేపాల్, పాకిస్తాన్, శ్రీలంక దేశాల జాతీయ కమిషన్ల ఉపఖండీయ మహాసభలో పాల్గొనే నిమిత్తం ఇద్దరు వక్తలుగల బంగ్లాదేశ్ ప్రతినిధి వర్గం నేటి సాయంత్రం ఇక్కడినుండి న్యూఢిల్లీకి బయలుదేరింది.

మహాసభ మంగళవారంనాడు ఇక్కడ ప్రారంభమౌతుంది.

బంగ్లా ప్రతినిధి వర్గానికి బంగ్లాదేశ్ అధ్యక్షుని జాతీయ సహాయదారుడు, అణు కమిషన్ అధ్యక్షులు డాక్టర్ ఇనాస్ అలీ నాయకత్వం వహిస్తున్నారు.

బంగ్లాదేశ్ విద్యాశాఖ సంయుక్త కార్యదర్శి షహీద్ ప్రతినిధి వర్గంలోని మరో సభ్యుడు.

యునెస్కో ప్రాజెక్టులు, సభ్య దేశాలు చేపట్టిన కార్యక్రమాలను మరింత సమన్వయం చేసే విషయాన్ని మహాసభ చర్చిస్తుంది.

బంగ్లాదేశ్ వైమానిక దళాధిపతిగా గఫార్ మహమూద్

ఎయిర్ కమోడోర్ గఫార్ మహమూద్ బంగ్లాదేశ్ వైమానిక దళాధిపతిగా నియమించబడ్డారు.

సెప్టెంబరు ఒకటో తేదీన విమాన ప్రమాదంలో మృతిచెందిన వైస్ మార్షల్ మహమ్మద్ అబ్దుల్ బిషాన్ స్థానంలో ఆయన్ను నియమించినట్లు బంగ్లాదేశ్ వార్తాసంస్థ తెలియచేసింది.

రాజ్యాంగ సవరణకు పార్లమెంటు జాతీయ అసెంబ్లీ ఆమోదం

న్యూఢిల్లీ, సెప్టెంబర్ 5

అయిదవ రాజ్యాంగ సవరణ బిల్లును పార్లమెంటు జాతీయ అసెంబ్లీ నేడు ఆమోదించిందని పాక్ జాతీయ రేడియో తెలియచేసింది.

బెలూచిస్తాన్‌కు ప్రత్యేక హైకోర్టు ఏర్పాటుకు రెండు సంవత్సరాలలో జుడిషియరీ కుండి ఎగ్జిక్యూటివ్‌ను విడదీయటానికి ఈ బిల్లు అవకాశం కల్పిస్తుందని తెలిసింది.

పులివెందులలో డిగ్రీ కళాశాల ఏర్పాటు

విద్యార్థిఫెడరేషన్ డిమాండ్

పులివెందుల, సెప్టెంబర్ 4

పులివెందులలో డిగ్రీ కళాశాలను బి.టి.ఆర్ కళాశాలను ఏర్పరచాలని, జూనియర్ కళాశాలలో వైకిరి పెడిగను నిర్మించాలని పట్టణ విద్యార్థి ఫెడరేషన్ సమావేశం నిర్ణయించింది.

సమావేశంలో జిల్లా విద్యార్థి ఫెడరేషన్ సహాయ కార్యదర్శి శ్రీ యర్. దివాకర్ రెడ్డి ప్రసంగిస్తూ, విద్యార్థి ఫెడరేషన్ పట్టణ పూర్వోత్తరాలను పోరాట చరిత్రను ప్రస్తుత రాజకీయ పరిస్థితులలో విద్యార్థుల కర్తవ్యాలను వివరించారు.

జిల్లా యువజన సమాఖ్య అధ్యక్షులు శ్రీ కె. లింగమూర్తి ప్రసంగిస్తూ సోషలిస్టు దేశాలలో ప్రజలు ఏ విధంగా ఆర్థిక సమానత్వాన్ని పాటించుకున్నదీ వివరించారు.

అనంతరం పట్టణ విద్యార్థి ఫెడరేషన్ అధ్యక్షులుగా శ్రీ డి. నాథ్, ఉపాధ్యక్షులుగా శ్రీ ఎ. విశ్వనాథరెడ్డి, కార్యదర్శిగా శ్రీ జి. కొండారెడ్డి ఎన్నికయ్యారు.

విజయవాడలో విద్యా వారోత్సవాలు

విజయవాడ, సెప్టెంబర్ 5

ఈ నెల 2 వ తేదీన స్థానిక మాంటిసోరి విద్యా సంస్థలు విద్యా వారోత్సవాలను ప్రారంభించాయి.

మొదటి రోజున కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి ఎ. కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించి విద్యార్థులు, సక్రమ ప్రవర్తనా వాక్యతల గురించి చెప్పారు. ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని శ్రీమతి జి రూప్సీ వందన సమర్పణ చేశారు.

విద్యా వారోత్సవాల రెండవరోజు, మూడవ రోజులలో కూడా ప్రిన్సిపాల్ శ్రీమతి వి. కోటేశ్వరమ్మ అధ్యక్షత వహించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన "బుక్ బ్యాంక్"ల గురించి, గురు శిష్యుల మధ్య గల అనిబంధన బంధాల గురించి చెప్పారు. శ్రీ కె. రామకోటేశ్వరరావుకూడా ప్రసంగించారు. తల్లి దండ్రుల దినోత్సవం నాడు తల్లి దండ్రుల అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ సుబ్రహ్మణ్యశాస్త్రి ప్రసంగించారు. ఉపాధ్యాయుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని ఉపాధ్యాయులందరినీ విద్యార్థులు సత్కరించారు. విద్యార్థినిలు సాంస్కృతికకార్యక్రమాలనిర్వహించారు.

పి.వి.ఆర్. హైస్కూల్‌లో

సెప్టెంబరు 2 వ తేదీ సాయంత్రం స్థానిక పి. వి. ఆర్. హైస్కూల్‌లో విద్యా వారోత్సవాల సభ జరిగింది. విద్యా మంత్రి 12 సూత్రాల కార్యక్రమం గురించి ప్రధానోపాధ్యాయుల వివరించారు. శ్రీయుతులు ఎమ్. నారాయణరావు, వి. నాగేశ్వరరావు, ఎస్. వెంకాటరెడ్డి ప్రసంగించారు. ఈ వారం రోజులు పట్టణంలో ప్రతిరోజూ పాఠశాలల్లో కార్యక్రమం నిర్వహించాలని నిర్ణయించారు.

ఉన్నత పాఠశాలలలో

విజయవాడ వన్‌టౌన్‌లోని ఉన్నత పాఠశాల సంయుక్త ఆధ్వర్యాన నిర్వహించబడుతున్న విద్యా వారోత్సవాలలో ఈనెల 2 న పేరెంట్స్ డే "మాతృ సేవా కార్యక్రమం" జరిగింది. విజయవాడ డివిజన్ పాఠశాలల గణితశాస్త్ర ఇన్స్పెక్టర్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఆరోజు ఉదయం పేరెంట్ మెమోరియల్ హైస్కూలు పరిసరములలో తేలప్రోలు బాపనయ్య ఇంగ్లీషు మీడియం స్కూలు ఎల్.ఎ.టి.ఎ. గెదరింగ్ ఇంగ్లీష్ మీడియం స్కూలు పేరెంట్ మెమోరియల్ స్కూల్ బాలబాలికలు రోడ్లను బాగుచేసే కార్యక్రమం నిర్వహించారు. సాయంకాల కార్యక్రమంలో ఎస్.కె.పి.వి. హిందూ హైస్కూలు డి.ఎస్.ఆర్.మున్సిపల్ హైస్కూల్ యస్. డి. యం. పై. ఆర్. స్కూళ్ళకు చెందిన బాల బాలికలు, స్కౌట్లు ఎన్. సి. సి. విద్యార్థులు పాల్గొన్నారు.

శాతవాహన కళాశాలలో ఉపాధ్యాయుల దినోత్సవం

నందిగామ మొక్కలపై "విద్యామాచిత్ర" ప్రదర్శన గురించి పోటీ పరీక్షలు జరిపిన ముగ్గురు అధ్యాపకులు శ్రీయుతులు జి. యస్. ఎ. గిరి, డాక్టర్ కె. కె. వి. శర్మ, డాక్టరు కె. సుబ్రహ్మణ్యంలను శాతవాహన కళాశాల వందయత్ అధ్వర్యాన జరిగిన "ఉపాధ్యాయుల దినోత్సవం" సందర్భంగా సన్మానించారు.

అనారోగ్యం వల్ల సంస్కృత కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపాల్ శ్రీ శేషావధాని ప్రధాన అతిథిగా వచ్చారు.

కళాశాలలో పరిశోధనా కార్యక్రమాలకు పాలకవర్గం సహాయ సహకారాలు అందజేస్తుందని కార్యదర్శి శ్రీ విశ్వనాథరావు ప్రకటించారు.

ప్రారంభంలో వందయత్ అధ్యక్షుడు శ్రీ వి. విజయకుమార్ ఆహ్వానితులను వేదికపైకి ఆహ్వానించగా, అందులో కృష్ణమూర్తి కృతజ్ఞతలు తెలిపారు.

యు.జి.సి. వేతనాలపై త్వరలో నిర్ణయం

కమిటీ నివేదికను పరిశీలిస్తున్నట్లు ముఖ్యమంత్రి వెల్లడి

హైదరాబాద్, సెప్టెంబర్ 5

కళాశాల అధ్యాపకులకు యు. జి. సి. వేతనాలు అమలుకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం నియమించిన కమిటీ నివేదికను ప్రభుత్వానికి అందచేసిందని, ప్రస్తుతం ఆ నివేదిక ప్రభుత్వ పరిశీలనలో వుందని, త్వరలోనే ప్రభుత్వం ఒక ప్రకటన చేస్తుందని ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు నేడిక్కడ ప్రకటించారు.

ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా స్థానిక మహబూబియా దారిలోని పాఠశాలలో పిలవబడిన అదర్శ ఉపాధ్యాయులకు ముఖ్యమంత్రి సన్మానం చేస్తూ పై ప్రకటన చేశారు.

సన్మానితులైన ఉపాధ్యాయులను ఆదర్శంగా తీసుకొని ఉపాధ్యాయులు వృత్తికి అంకితమైనప్పుడే మన విద్యావిధానం బాగు పడుతుందనిఆయన అన్నారు.

అసంఖ్యాకంగా వున్న ఉపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం ఎప్పటికప్పుడు పరిష్కరించడానికి కృషిచేస్తుందని తెలిపారు. సభకు అధ్యక్షత వహించిన విద్యా మంత్రి శ్రీ యం. వి. కృష్ణారావు ప్రసంగిస్తూ ఉపాధ్యాయ సంక్షేమ నిధికింద అవసరమున్నవారికి ఆర్థిక సహాయం చేయడానికి కోటి రూపాయలతో నిధి ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం పరిశీలిస్తూం దన్నారు.

ఈ నిధి పేదరణకు రాఫిల్స్ నిర్వహించాలని, దాతలమండి విరాళాలు, వినియోగ ప్రదర్శనలద్వారా ఒక రోజు ఆదాయం కోరడానికి ప్రభుత్వం నిశ్చయించిందని తెలిపాడు.

రాష్ట్ర మహిళా విద్యా సంఘం అధ్యక్షురాలు శ్రీమతి జె. ఈశ్వరీ బాయి (ఎం. ఎల్. ఎ.) శాసనమండలి సభ్యులు శ్రీ పి. రామబ్రహ్మం, ప్రధానోపాధ్యాయిని శ్రీమతి కన్నూరి ప్రసాద్ ఉపాధ్యాయుల కార్యక్రమాలను, సమస్యలను గురించి ప్రసంగించారు.

విద్యాశాఖ డైరక్టర్ శ్రీ పి అజినారాయణ స్వాగతం చెప్పారు.

డిప్యూటి డైరక్టర్ శ్రీ పి. కొండారెడ్డి వందన సమర్పణ చేశారు.

రాజ్యాంగసవరణలు ఆర్థిక కార్యక్రమం అమలుమధ్య సన్నిహిత సంబంధం

కాంగ్రెస్ కార్యకర్తలసభలో శ్రీ స్వరణ్‌సింగ్ వెల్లడి

మద్రాసు, సెప్టెంబరు 5

రాజ్యాంగానికి ప్రతిపాదించిన సవరణలకు 20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు సన్నిహిత సంబంధం వుందని రాజ్యాంగ సవరణలపై ఎ. ఐ. సి. సి. నియమించిన కమిటి అధ్యక్షులు శ్రీ స్వరణ్‌సింగ్ నేడిక్కడి తెలియ చేశారు. ఆర్థిక కార్యక్రమం అమలులో జరుగుతున్న అవరోధాలను అనుమతించేది లేదని అన్నారు.

రాజ్యాంగంలోని ఆదేశిక సూత్రాలకు అనగా ప్రజల హితానికు అనుగుణంగా చేసే ఎలాంటి చట్టాలైనా మరేవైనా కొట్టివేయబడకుండా చూడడమే రాజ్యాంగ సవరణల ప్రధాన లక్ష్యమని ఆయన చెప్పారు. 20 అంశాల ఆర్థికకార్యక్రమాన్ని అమలుచేయడంద్వారా పేద ప్రజలకు సహాయం చేయటానికి తీసుకొనే ఎలాంటి చర్యలనైనా, చట్టాన్ని అవసరాన తీసుకొని న్యాయస్థానాలలో సవాలు చేయటానికి అవకాశం లేకుండా చేయటానికి రాజ్యాంగ సవరణలను రూపొందించామని అన్నారు.

దక్షిణ మద్రాసు జిల్లా కాంగ్రెసు కమిటీ ఏర్పాటుచేసిన కాంగ్రెసు కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశ పురోగతికి అవరోధంగా వున్నవాటిని తొలగించే దృష్టితో రాజ్యాంగంలోని అన్ని నిబంధనలు క్షుణ్ణంగా పరిశీలించడం జరుగుతుందని చెప్పారు. అవరోధాలు తొలగించినంత మాత్రాన సరిపోదని, క్రియాశీలమైన చైతన్యం అవసరమని ఆయన అన్నారు.

అనేక సవరణల ద్వారా న్యాయస్థానాల విచారణాధికారాలను పరిమితం చేస్తూ ప్రజల మనోభావాలను ప్రతిబింబించే సంస్థలుగా పార్లమెంటు, లెజిస్లేచర్ల ఆధిక్యతను తిరుగులేనిదిగా చేస్తున్నప్పటికి న్యాయస్థానాలు ఎంతో ప్రధానమైన పాత్రను నిర్వహించవలసి వుందని చెప్పారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేసే చట్టాలను తీవ్రంగా అలోచించి న్యాయస్థానాలు తీర్పు యివ్వవలసి వుందన్నారు.

లెజిస్లేచర్ల, ఎగ్జిక్యూటివ్, జుడిషియరి పరిధులను మరింత స్పష్టంగా నిర్ణయించడం జరుగుతున్నదని చెప్పారు. దాని మధ్య తన్నుడు అవగాహనకు వీలులేకుండా చేయటానికే ఈ చర్య తీసుకోవలిసిందని అన్నారు. సామాజిక, ఆర్థిక మార్పు జరుగుతీసుకొని రావటానికి అవగాహనతో కూడిన జాతావరణం అవసరమని చెప్పారు.

రాజ్యాంగాన్ని మూడింట రెండువంతుల మెజారిటీతో పార్లమెంటు సవరించేందుకు రాజ్యాంగ నిర్దేశాలు అవకాశం కలిగిందరని అన్నారు.

రాజ్యాంగం ప్రజల కొరకుని, అదివారి సొంతమని అన్నారు, తమ అభీష్టాలకు అనుగుణంగా ప్రవర్తించే పార్లమెంటేరియన్లు, న్యాయవాదులు, న్యాయమూర్తుల కంటే ప్రజలే రాజ్యాంగానికి విజ్ఞులైన పరిరక్షకులని చెప్పారు. అందుచేత మార్పులకు ప్రజల తోడ్పాటు అవసరమని అన్నారు.

యూత్ క్లబ్ భవనానికి శంకుస్థాపన

సీతారామపురం గ్రామంలో

ఖమ్మం, సెప్టెంబరు 6

ఖమ్మంజిల్లా సీతారామపురంలో యూత్ క్లబ్ భవనానికి జిల్లా కలెక్టర్ శ్రీ పి. వి. ఆర్.కె. ప్రసాద్ ఇటివల శంకుస్థాపన చేశారు.

ఈ సందర్భంగా జరిగిన సభలో శ్రీ ప్రసాద్ ప్రసంగిస్తూ గ్రామాభివృద్ధికి యువకులు పాటుపడాలని, గ్రామీణ ప్రాంతాలలో సాక్షరత్వాన్ని పెంపొందించాలని కోరారు.

తొలుత శ్రీ వెంకటేశ్వర్లు అతిథులకు స్వాగతం పలికారు.

యూత్ కోఆర్డినేటర్ శ్రీ టి. నారాయణస్వామి, పి. డి, ఐ శ్రీరామ బ్రహ్మదార్యులు, జిల్లా మహిళా సంక్షేమ శాఖ అధికారి జయలక్ష్మి, జిల్లా గిరిజన సంక్షేమ శాఖ అధికారి శ్రీ జి. కృష్ణమూర్తి సభలో ప్రసంగించారు.

శ్రీ ఎ. వెంకటరెడ్డి వందన సమర్పణ చేశారు.

కారంచేడులో టీచర్ల వీడ్కోలు సభ

కారంచేడు, సెప్టెంబరు 5

కారంచేడు సెంటర్ స్కూలులో గత నెల 21 న పదవీ విరమణ చేసిన ఉపాధ్యాయులు శ్రీ టి హనుమయ్య, శ్రీ కె. జోసెఫ్ వీడ్కోలు సభ జరిగింది.

గ్రామ సర్పంచ్ శ్రీ వై. లక్ష్మీనారాయణ అధ్యక్షత వహించారు.

సెంటర్ కార్యదర్శి శ్రీ సి హెచ్ వినయసయ్య సెంటర్ తరపున వారిని సన్మానించారు.

శ్రీ రంగాదాయ్యలు, శ్రీ సుబ్బారావు గేయం, అభినందన పత్రం చదివారు.

పద్మావతి బి డి వో శ్రీ వి.భాస్కరరావు, కారంచేడు జూనియర్ కాలేజి ప్రిన్సిపాల్, శ్రీ కె. ఎల్. ఎన్. మూర్తి, పరుచూరు ఎస్. డి. ఐ శ్రీ ఎం. వి. సుబ్బారావు, జె డి. ఐ. శ్రీ ముని కృష్ణారెడ్డి, శ్రీ ఎజాన్‌ఖాన్, శ్రీ అనందరావు, శ్రీ పి హెచ్. బి.ఐయ్య మాట్లాడారు.

సన్మానితులు ఉచితరీతిన సమాధానమిచ్చారు. శ్రీ సి హెచ్. వినయసయ్య వందన సమర్పణ చేశారు.

మధిరలో

మధిర, సెప్టెంబరు 5

మధిర ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయిగా పనిచేస్తున్న శ్రీ కె. నాగభూషణం ఖమ్మంలోని హైస్కూలుకు బదిలీ అయిన సందర్భంగా మధిర తాలూకా హరిజన సేవా సంఘంవారు వీడ్కోలు సభ జరిపారు.

శ్రీ సి, జాన్ అధ్యక్షతన జరిగిన యీ సభలో శ్రీయుతులు సి. హెచ్. వెంకటేశ్వరరావు (సర్పంచ్), శ్రీనివాసరావు తదితరులు ఆయన సేవలను అభినందిస్తూ మాట్లాడారు.

ఎలక్ట్రిసిటి ఎంప్లాయీస్ యూనియన్ మహాసభ

గణపవరం, సెప్టెంబరు 6

ఆంధ్రా ప్రొవిన్షియల్ ఎలెక్ట్రిసిటి యంప్లాయీస్ యూనియన్ ఏలూరు డివిజన్ బ్రాంచ్ మహాసభ సెప్టెంబరి 26 వ తేదీన గోదావరి జిల్లా గణపవరంలో జరుగుతుంది.

12,500 హెక్టార్లలో పరిపంట ధ్వంసం:

ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ ప్రసాద్ వెల్లడి

భద్రాచలం, సెప్టెంబరు 5

గోదావరి వరదలవల్ల సుమారు 12,500 హెక్టార్లలో పంటంట, 400 హెక్టార్లకు పైగా మిర్చిపంటధ్రువంగా దెబ్బతిన్నాయనిఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ చెప్పారు.

వరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి వచ్చిన అనంతరం గర్భగుడి వద్ద కలవారితో మాట్లాడుతూ వరద బాధితులకు నిత్యం నియమం నిత్యావసర వస్తువులు సరఫరా చేయబడుతున్నాయని ఆయన చెప్పారు. వరదబాధితులకు వైద్య సదుపాయాలు కల్పించేందుకు వైద్య అధికారులను నియమించడం జరిగిందని ఆయన చెప్పారు.

గోదావరి వరద బాధితుల సహాయార్థం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రు. లక్ష పంపారని, దీనిలో రు. 50 వేలు భద్రాచలం తాలూకాలో రు. 35 వేలు బూర్గంపాడు తాలూకాలో రు. 15 వేలు నూగూరు తాలూకాలో ఖర్చుచేయడం జరుగుతుందని శ్రీ ప్రసాద్ చెప్పారు.

గోదావరి నీటిమట్టం

ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి నీటిమట్టం గత రాత్రి వున్న 14.8 అడుగులతో నేటి ఉదయం 10 గంటల వరకు ఎలాంటి మార్పులేదు.

ఆనకట్టకు సమీపంలోని పాతగోదావరి రైలు బ్రిడ్జివద్ద 61.25 అడుగులు ప్రమాద హెచ్చరికలో వుంది. ఇక్కడ నీటిమట్టం ప్రమాద స్థాయికి 3 అడుగులు మాత్రమే వుంది.

భద్రాచలంలో గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టినట్లు ప్రమాద స్థాయి 6 అడుగులు తక్కువగా ప్రవహిస్తున్నట్లు వార్తలందాయి.

అనుమతిలేకుండా యంత్రాలు నడిపిన సంస్థకు జరిమానా

విజయవాడ, సెప్టెంబర్ 5

స్థానిక ఇండస్ట్రియల్ ఎస్టేట్‌లోని ఆయిల్ మిల్లుకు యంత్రాలను స్థాపించుటకు అనుమతి పొందకనే యంత్రాలను నడిపినందుకుగా ఎ. పి. ఎం. చట్టం 264, 283 క్రింద నెల 31 న అరవ అదనపు జుడిషియల్ మేజిస్ట్రేట్ శ్రీ డి. శ్రీరాములు రూ. 1750 జరిమానా విధించారు.

ఈ కేసును సబ్ ఇన్స్పెక్టర్ శ్రీ పి. వెంకటేశ్వర్లు ఫైల్ చేయగా ముప్పిస్టాండింగ్ కౌన్సిలుచేసిన శ్రీ రామకోటయ్య జరిపారు.

12,500 హెక్టార్లలో పరిపంట ధ్వంసం:

ఖమ్మంజిల్లా కలెక్టర్ శ్రీ ప్రసాద్ వెల్లడి

భద్రాచలం, సెప్టెంబరు 5

గోదావరి వరదలవల్ల సుమారు 12,500 హెక్టార్లలో పంటంట, 400 హెక్టార్లకు పైగా మిర్చిపంటధ్రువంగా దెబ్బతిన్నాయనిఖమ్మం జిల్లా కలెక్టరు శ్రీ పి. వి. ఆర్. కె. ప్రసాద్ చెప్పారు.

వరదవల్ల దెబ్బతిన్న ప్రాంతాలలో పర్యటించి వచ్చిన అనంతరం గర్భగుడి వద్ద కలవారితో మాట్లాడుతూ వరద బాధితులకు నిత్యం నియమం నిత్యావసర వస్తువులు సరఫరా చేయబడుతున్నాయని ఆయన చెప్పారు. వరదబాధితులకు వైద్య సదుపాయాలు కల్పించేందుకు వైద్య అధికారులను నియమించడం జరిగిందని ఆయన చెప్పారు.

గోదావరి వరద బాధితుల సహాయార్థం ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధీ రు. లక్ష పంపారని, దీనిలో రు. 50 వేలు భద్రాచలం తాలూకాలో రు. 35 వేలు బూర్గంపాడు తాలూకాలో రు. 15 వేలు నూగూరు తాలూకాలో ఖర్చుచేయడం జరుగుతుందని శ్రీ ప్రసాద్ చెప్పారు.

గోదావరి నీటిమట్టం

ధవళేశ్వరం ఆనకట్టవద్ద గోదావరి నీటిమట్టం గత రాత్రి వున్న 14.8 అడుగులతో నేటి ఉదయం 10 గంటల వరకు ఎలాంటి మార్పులేదు.

ఆనకట్టకు సమీపంలోని పాతగోదావరి రైలు బ్రిడ్జివద్ద 61.25 అడుగులు ప్రమాద హెచ్చరికలో వుంది. ఇక్కడ నీటిమట్టం ప్రమాద స్థాయికి 3 అడుగులు మాత్రమే వుంది.

భద్రాచలంలో గోదావరి నీటిమట్టం తగ్గుముఖం పట్టినట్లు ప్రమాద స్థాయి 6 అడుగులు తక్కువగా ప్రవహిస్తున్నట్లు వార్తలందాయి.

ఒంగోలులో రాష్ట్రస్థాయి బాలికల కో-కో పోటీలు ప్రారంభం

ఒంగోలు, సెప్టెంబరు 5

రాష్ట్ర స్థాయి గ్రామీణ బాలికల కోకో పోటీలను ప్రకాశంజిల్లా కలెక్ట

రాయలసీమ ప్రాంతం అభివృద్ధికి పరిశ్రమల స్థాపన అవశ్యకత

చిత్తూరుజిల్లా అభివృద్ధి మహాసభలో మంత్రి నరసప్ప ప్రసంగం

(విశాలాంధ్ర విలేకరి)

తిరుపతి, సెప్టెంబరు 6

చిత్తూరు జిల్లా, రాయలసీమ ప్రాంత అభివృద్ధికి పరిశ్రమలు అత్యంత ఆవశ్యకమని మెనబడిన తరగతులు, తక్కెడ ఫ్యాక్టరీ శాఖ మంత్రి శ్రీ కె. నరసప్ప అన్నారు.

చిత్తూరుజిల్లా అభివృద్ధి మహాసభను విన్న యాక్కడి ప్రారంభిస్తూ, చిత్తూరులోని తక్కెడ ఫ్యాక్టరీ, రేణిగుంటలోని వెంకటేశ్వర తక్కెడ ఫ్యాక్టరీ జిల్లాలో ఉపాధి కల్పనకు మంచి వనరులని అన్నారు.

పుంగనూరులో మరో తక్కెడ ఫ్యాక్టరీని నెలకొల్పేందుకు తాను కృషిసల్పుతున్నానని ఆయన హామీ ఇచ్చారు. ఇటీవల జాలాకా వినవంతంవద్ద జరిపిన సర్వేలో ఆ ప్రాంతంలో మంచి బంగారు గనులున్నట్లు వెల్లడైందని తెలిపారు.

ఎర్రగుంట్ల సిమెంట్ ఫ్యాక్టరి మినహా రాయలసీమలో ప్రభుత్వరంగ పరిశ్రమలు ఏమీలేవని, ఈ ప్రాంతంలో మరికొన్ని పరిశ్రమలను నెలకొల్పటం ద్వారా కేంద్రం సహాయ పడాలని ఆయన కోరారు.

కాంగ్రెసు, కమ్యూనిస్టు పార్టీలు సంయుక్తంగా అభివృద్ధి మహాసభలు నిర్వహించటంవల్ల ఆయనకు హర్షం వెలిబుచ్చారు.

కొణిజేడు రాష్ట్ర ఇన్కమ్ కార్యదర్శి శ్రీ ఏ. ధర్మారావు స్వాగతం పలికారు.

శ్రీ కపర్దీ ప్రసంగం

కాన్పి కమ్యూనిస్టు సమితి కార్యదర్శి వర్గసభ్యులు శ్రీ ఎం.వి. ఎస్. కపర్దీ ప్రసంగిస్తూ,రాష్ట్రం విడిచి స్థాయిల్లో జరుగుతున్న అభివృద్ధి మహాసభల ప్రాధాన్యతను వివరించారు.

అటీన విధానాన్ని మన దేశం అవలంబిస్తున్నది. నూతనంగా స్వాతంత్ర్యం పొందిన దేశాలన్నిటికీ ఈ విధానం అవసరం. ఇటీవల జరిగిన అలీన దేశాల శిఖరాగ్ర సభల విజయవంతమయిందని ఆయన అన్నారు.

మన దేశాన్ని పారిశ్రామికవంతం చేసేందుకు పెట్టుబడిదారీ దేశాలు తిరస్కరించగా సాంకేతిక సహకారంతో మహా సోవియట్ యూనియన్ పూర్తి సహాయాన్ని అందించిందని పేర్కొంటూ, బిలాయ్ ఉక్కు ఫ్యాక్టరీ నిర్మాణంలోనూ, మనదేశ సాంకేతిక నిబ్బందికి శిక్షణ ఇవ్వడంలోనూ అందించిన సహాయాన్ని వివరించారు.

ఇటీవలి కాలంలో పరిశ్రమలు నెలకొల్పబడటం, బలహీన వర్గాల వారికి ప్రభుత్వం సహాయం అందజేయటం, పేదలు కొనుగోలు శక్తిని పెంపు చేసేందుకు దోహదం చేసిందన్నారు.

అత్యవసర పరిస్థితిని, అనంతరం ప్రకటించబడిన 20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అని పేరలకు మేలు చేకూర్చగలవని భావించినందున కమ్యూనిస్టుపార్టీ, కార్మిక వర్గం హృదయపూర్వకంగా బలపరిచాయని తెలిపారు.

జిల్లాఇరిగేషన్ సమస్యలపై శ్రీ శివయ్య వివరణ

జిల్లా కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ గంధమనేని శివయ్య ప్రసంగిస్తూ జిల్లాలో ఇరిగేషన్ సమస్యలను సమగ్రంగా వివరించారు.

జిల్లాలోగల 13 నదులు, 8 వేలకుపైగా గల చెరువులవల్ల వ్యవసాయదారులకు పెద్ద ప్రయోజనం లభ్యం కావడంలేదని ఆయన అన్నారు.

రైతులుమంచి విద్యుత్‌లోడ్డు పెద్ద పెద్ద మొత్తాలను చేరగిస్తుందని తెలుపుతూ ఈ ఎత్తిని విలుపుచేసి దెల్లాప్రాంతాలలో లాగే కొలనులుట్టి ఫ్లాట్ ఎత్తిని అనుసరించాలని ఆయన సూచించారు.

చిత్తూరుజిల్లాను కృష్ణాజిలాను సరమా చేయవలసిందిగా ఆయన కోరారు,

20 అంశాల ఆర్థిక కార్యక్రమాన్ని అమలు పరచటంలో అధికారులు అలసత్వం ప్రదర్శించటంవల్ల ఆయన విచారం వెలిబుచ్చారు.

చిత్తూరులో 5 వేల మంది చిత్తూరులో 1500 మంది ఇండస్ట్రలాలకై దరఖాస్తులు పెట్టుకొనగా అధికారులు వాటిని పరిశీలించక పోవటాన్ని ఆయన ఈ సందర్భంగా ప్రస్తావించారు.

స్థానికవనరులను శ్రీవిజయకుమారి, ఏ. సి. సి కార్యదర్శి శ్రీ యం. వి. నారాయణరెడ్డి, జిల్లా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ యన్. వాసుదేవరెడ్డి, జిల్లాలో అభివృద్ధి కార్యక్రమాలపై ప్రసంగించారు.

విద్యపై శ్రీకె.నారాయణ, పరిశ్రమలపై శ్రీ కృష్ణారెడ్డి, పట్టణాభివృద్ధి పథకాలపై శ్రీయుతులు సుబ్రహ్మణ్యం, టి మందిరం, ఇరిగేషన్ సౌకర్యాలపై శ్రీకపర్దీ ప్రవేశపెట్టిన తీర్మానాలను మహాసభ ఆమోదించింది.

రాత్రి కళాశాల విద్యార్థులకు ఫీజు కన్సెషన్

విద్యార్థుల డిమాండ్

తిరుపతి, సెప్టెంబరు 6

గలటి విద్యార్థులలే రాత్రి కళాశాల విద్యార్థులకు కూడా ఆర్థిక ప్రాతిపదికపై ఫీజు కన్సెషన్‌ను ఇవ్వాల్సిందిగా స్థానిక రాత్రి కళాశాల విద్యార్థుల సమావేశం విజ్ఞప్తి చేసింది.

ఈ నెల 24 న జరిగిన ఈ సమావేశానికి శ్రీ రామచంద్ర అధ్యక్షత వహించారు.

రాష్ట్ర విద్యార్థి ఫెడరేషన్ నాయకులు శ్రీ కె. నారాయణ సమావేశంలో ప్రసంగించారు.

ఈ సమస్యపై దేవస్థానం ఫ్లిక్యూటివ్ ఆఫీసర్, వైస్ ఛాన్సలర్, డి. సి. ఎ. విద్యామంత్రివద్దకు రాయబారం వెళ్ళాలని సమావేశం డిమాండ్ చేయాలని తీర్మానించింది.

భూకంపం తదనంతర ప్రభావంగా పెకింగ్‌లో రాజకీయ ప్రకంపనం

పెకింగ్, సెప్టెంబర్ 6

టాంగ్‌షాన్ భూకంపం తర్వాత పరిస్థితి కోసం ప్రధాని హువాకోఫెంగ్ నిర్దిష్టమైన చేసినప్పటికీ పెకింగ్‌లో రాజకీయ ప్రకంపనలు ఉధృతమయాయి.

జులై 28 న భూకంపం తర్వాత కొద్ది రోజుల క్రితమే ప్రత్యేకమంగా "పార్టీలో బూర్జువా" వర్గంపై దాడి జరిగింది. ఆగస్టు 2 న హువాకోఫెంగ్ చేసిన ప్రధాన విధాన ప్రసంగంలోనూ, సెప్టెంబర్ 2 న పీపుల్స్ డైలీ సంపాదకీయంలో ఇలాంటి విమర్శ విశాలంగా జరిపింది.

భూకంపం ప్రభావాలపై జరిగిన పోరాటంలో ప్రజలు విప్లవ చైతన్యంతో విరోధిత కృత్యాలు జరపగా మరోపక్క రక్షణను ఎంతో మాజీ ఉపప్రధాని పెంగ్ సియావోపింగ్ రోజుల్లో నిషేధించబడిన కొందరి మన నాయకత్వం కూడా బయట పడిందని చైనా కమ్యూనిస్టుపార్టీ సిద్ధాంత పత్రిక "రెడ్‌ఫ్లాగ్" సెప్టెంబర్ సంచిక రాసింది.

సిద్ధాంత రంగంలో ఈ పత్రిక పాలకార్యమైనది.

విధ్వంసం, ఇబ్బందులు

"పార్టీలో బూర్జువావర్గం, కొద్దిమంది వర్గ శత్రువులు విధ్వంసం జరిపారు. ఇబ్బందులు సృష్టించారు. అదేమకోసం కొనుక్కున్న పెట్టుబడిదారీ పద్ధతుల సాధనాలపై దాడి సాగించాయి" అని 'రెడ్ ఫ్లాగ్' రాసింది.

విధ్వంసం వివరాలను ఆ పత్రిక వెల్లడించలేదు కానీ విశాఖపట్నం జరిగిన ప్రాంతాల్లో లూటీలు జరిపిన వారున్నారని పీపుల్స్ డైలీ పెప్టెంబరు 2 సంపాదకీయంలో తెలిపింది.

అంతకు ముందు రోజు హువా ప్రసంగిస్తూ వర్గ శత్రువులకు వ్యతిరేకంగా ప్రజలను సమీకరించాలనీ, తీవ్ర నేరాలు చేసిన వారిని శిక్షించాలని పార్టీ తరపున పిలుపునిచ్చారు.

"భూకంపం తదనంతర ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగే పోరాటం ప్రకృతి మానవుడి మధ్య పోరాటానికి పరిమితం కాదు. వర్గ పోరాటానికి రెండు సంవత్సరాలుగా దీనికి సంబంధం ఉంది.

భూకంపానికి వ్యతిరేకంగా జరిగే పోరాటంలో కీలకమైన రింకుగా వర్గ పోరాటాన్ని శక్తివంతంగా చేపట్టాలి" అని రెడ్ ఫ్లాగ్ రాసింది.

నాలుగు నెలల్లో 12 లక్షల సైలైజేషన్లు : మంత్రి శ్రీ ఇషాక్ వెల్లడి

లక్నో, సెప్టెంబర్ 6

ప్రస్తుత ఆర్థికసంవత్సరం మొదటి నాలుగు నెలలో దేశం మొత్తంమీద 11,23,856 సైలైజేషన్లు జరిగాయని కేంద్రపరిశ్రమల ఆరోగ్య కుటుంబ నియంత్రణ మంత్రి ఎ. కె. ఎం. ఇషాక్ నిన్న చెప్పారు.

భారత ఫెర్టిలైజర్ ఎసోసియేషన్ సంస్థ ఉత్తరప్రదేశ్ విభాగం ఆధ్వర్యాన కుటుంబ నియంత్రణపై జరిగిన ఒక సెమినార్‌ను ప్రారంభిస్తూ హరియాణా, ప్రదేశ్‌లో నిర్బంధ సైలైజేషన్స్ రేటు ఎన్నడూ లేనంతగా 2800 శాతం, 1300 శాతం పెరిగిందని చెప్పారు.

కుటుంబ నియంత్రణ ప్రాముఖ్యతను వివరిస్తూ అన్ని సాంఘిక మార్పులకు కుటుంబ నియంత్రణ ప్రాతిపదిక అని ఆయన అన్నారు.

అరుణాచల్ ప్రదేశ్ శాశ్వత రాజధాని నిర్మాణం పురోగతి

గౌహతి, సెప్టెంబరు 6

ఇటానగర్ వద్ద అరుణాచల్ ప్రదేశ్ శాశ్వత రాజధాని నిర్మాణం వేగవంతంగా సాగుతోందని, అక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో వున్న శాశ్వత రాజధానిని 1978 ఎప్రిల్ నాటికి తరలించడం జరుగుతుందని అరుణాచల్ ప్రదేశ్ కేంద్ర పాలిత ప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. ఎ. ఎరాజా చెప్పారు.

భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ ఈశాన్య ప్రాంత కార్యాలయాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు 500 వినాన గృహాల నిర్మాణం వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తికాగలదని చెప్పారు.

బూర్గంపాడు పట్టణ పార్టీ మహాసభ

బూర్గంపాడు, సెప్టెంబరు 4

బూర్గంపాడు పట్టణ కమ్యూనిస్టు శాఖ మహాసభ గత నెల 26 వ తేదీన జరిగింది.

శ్రీ డి. పున్నయ్యపంతులు అరుణపతాకాన్ని ఆవిష్కరించారు. మహాసభకు శ్రీ దుద్దుకూరి వెంకటేశ్వరరావు అధ్యక్షత వహించారు.

ఏరియా పార్టీ ఆర్గనైజర్ శ్రీ మందాడపల్లి, శాఖా కార్యదర్శి వ్యవసాయ కార్మికసంఘ కార్యదర్శి శ్రీ కల్లూరి సత్యం ప్రస్తుత రాజకీయ, ఆర్థిక పరిస్థితులను వివరించారు.

శ్రీ డి. పున్నయ్యపంతులు పట్టణశాఖ కార్యదర్శిగా, శ్రీ వి. రామచంద్రం సహాయ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. వివిధ ప్రజా సంఘాలకు పలువురు కార్యకర్తలు బాధ్యతలు స్వీకరించారు.

కాకినాడ పోర్టులేబర్ యూనియన్ నూతన కార్యవర్గం

కాకినాడ, సెప్టెంబరు 4

కాకినాడ పోర్టు అండ్ షోర్‌లేబర్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ పోలవరపు అప్పన్న అధ్యక్షతన ఇటీవల జరిగింది.

సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులుగా శ్రీకొండేపూడి వేణుగోపాలస్వామి అధ్యక్షులుగా శ్రీ గుజ్జం వేణారామయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ బాకి అప్పారావు రెడ్డి కార్యదర్శిగా శ్రీ రేపు సూర్యారావు సహాయ కార్యదర్శిగా శ్రీ సరదోజన పెంటయ్య కోశాధికారిగా శ్రీ కోలాటి వెంకన్న. మరో 7గురు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది.

అరుణాచల్ ప్రదేశ్ శాశ్వత రాజధాని నిర్మాణం పురోగతి

గౌహతి, సెప్టెంబరు 6

ఇటానగర్ వద్ద అరుణాచల్ ప్రదేశ్ శాశ్వత రాజధాని నిర్మాణం వేగవంతంగా సాగుతోందని, అక్కడకు 10 కిలోమీటర్ల దూరంలో వున్న శాశ్వత రాజధానిని 1978 ఎప్రిల్ నాటికి తరలించడం జరుగుతుందని అరుణాచల్ ప్రదేశ్ కేంద్ర పాలిత ప్రాంత లెఫ్టినెంట్ గవర్నర్ శ్రీ కె. ఎ. ఎరాజా చెప్పారు.

భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంక్ ఈశాన్య ప్రాంత కార్యాలయాన్ని ప్రారంభిస్తూ ప్రభుత్వ అధికారులకు, ఉద్యోగులకు 500 వినాన గృహాల నిర్మాణం వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తికాగలదని చెప్పారు.

కాకినాడ పోర్టులేబర్ యూనియన్ నూతన కార్యవర్గం

కాకినాడ, సెప్టెంబరు 4

కాకినాడ పోర్టు అండ్ షోర్‌లేబర్ యూనియన్ సర్వసభ్య సమావేశం శ్రీ పోలవరపు అప్పన్న అధ్యక్షతన ఇటీవల జరిగింది.

సమావేశంలో యూనియన్ గౌరవాధ్యక్షులుగా శ్రీకొండేపూడి వేణుగోపాలస్వామి అధ్యక్షులుగా శ్రీ గుజ్జం వేణారామయ్య ఉపాధ్యక్షులుగా శ్రీ బాకి అప్పారావు రెడ్డి కార్యదర్శిగా శ్రీ రేపు సూర్యారావు సహాయ కార్యదర్శిగా శ్రీ సరదోజన పెంటయ్య కోశాధికారిగా శ్రీ కోలాటి వెంకన్న. మరో 7గురు సభ్యులతో కార్యవర్గం ఎన్నికైంది.

గ్రామ ప్రాంతాల్లో వివాదాల పరిష్కారానికి న్యాయ పంచాయతీల పునరుద్ధరణ

సుప్రీం కోర్టు న్యాయమూర్తి శ్రీ భగవతి సూచన

బెంగళూరు, సెప్టెంబరు 6

గ్రామీణ ప్రాంతాలలో వివాదాలను తక్కువ వ్యయంతో త్వరితంగా పరిష్కరించేందుకు పురాతన కాలం నుండి అయిన "న్యాయ పంచాయతీ" లను పునరుద్ధరించవలసిందిగా సుప్రీంకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. యం. భగవతి నేడు కోరారు.

న్యాయవాదుల జాతీయ ఫోరం కర్ణాటక శాఖ ఆధ్వర్యాన న్యాయ సహాయ కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ ఆయన పై విధంగా అన్నారు.

సమాజంలోని బలహీన వర్గాలకు, పేదలకు సహాయం చేసేందుకు గ్రామీణ ప్రాంతాలలో లోక్ న్యాయాలయాలను ఏర్పాటు చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాలకు సూచించారు. వీటి ఏర్పాటు పూర్తన భారతీయ పద్ధతి అయిన న్యాయ పంచాయతీల ఏర్పాటుకు దారి తీస్తుందన్నారు.

సమాజంలో పేదలు, బలహీన గురవుతున్న వారి సంక్షేమార్థం చేయబడిన శాసనాలను గురించి వారికి చైతన్యవంతులను చేయవలసిన అవసరాన్ని ఎత్తిచూపుతూ, ఉచిత న్యాయ సహాయాన్ని అందించవలసిన పేదల సంక్షేమానికి చేయబడిన వివిధ శాసనాలపల్ల వారికి ప్రయోజనం సిద్ధించవని అన్నారు.

బలహీనవర్గాలను సమీకరించి సంఘటిత పరచాలని సూచించారు.

దేశంలో నూతన సమాజ నిర్మాణానికి జరుగుతున్న కృషిని ప్రస్తావిస్తూ పేదలు, దళితుల మధ్య వ్యత్యాసాన్ని తొలగించటం జరుగుతున్నదన్నారు.

చట్టంపరిధులకు సహాయపడేందుకే ఉద్దేశించబడిందని పేదలు భావిస్తున్నారు. అటువంటి అభిప్రాయాలను తొలగించి ప్రజలకు వారి హక్కులను గురించి తెలియచేయాలి. వారి సామాజిక, ఆర్థిక పరిస్థితులను మెరుగుపరచేందుకు అనేక చట్టాలు చేయబడినవని ఆయనన్నారు.

న్యాయమూర్తులు ప్రజలచేత ఎన్నిక చేయబడకపోయినప్పటికి ప్రజలపట్ల న్యాయమూర్తులకు బాధ్యతలు వున్నాయి. ప్రజలపట్ల బాధ్యతలకు సంబంధించి ఎన్నికైన లెజిస్లేచర్, నియమించబడిన న్యాయమూర్తులమధ్య ఎటువంటి వ్యత్యాసం లేదని అన్నారు.

ఈ సందర్భంగా జరిగిన సభకు అధ్యక్షత వహించిన కర్ణాటక ముఖ్యమంత్రి శ్రీ దేవరాజ్ అర్స్ ప్రసంగిస్తూ, పేదలకు న్యాయ సహాయాన్ని అందించాలని అన్నారు.

హమాలి వర్కర్స్ యూనియన్ జనరల్‌బాడీ

కరీంనగర్, సెప్టెంబరు 6

కరీంనగర్ జిల్లా హమాలీ వర్కర్స్ యూనియన్ సర్వసభ్య సమావేశం ఆదివారం యాక్కడ శ్రీ టి. మల్లయ్య అధ్యక్షతన జరిగింది.

ప్రభుత్వం ప్రకటించిన కూలి రేటు అమలుకు సంబంధించి జిల్లా మార్కెటింగ్ ఫెడరేషన్ డైరెక్టరుకు, జిల్లా సర్పంచుల అసోసియేషన్, లేబర్ ఆఫీసర్‌కు మెమొరాండాలు సమర్పించాలని సమావేశం నిర్ణయించింది.

శ్రీమతి ఉషాబాయి డాంగే మృతివల్ల సమావేశం ప్రగాఢ సంతాపాన్ని వెలిబుచ్చింది.

20 అంశాల ఆర్థిక కార్యక్రమం అమలుకు పూర్తి తోడ్పాటును సమావేశం ప్రకటించింది.

పామును పట్టిన పడతి సాహసం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 6

రోజూకి పాఠశాల పిల్లలు మైదానంలో ఆడుకుంటున్నారు. అక్కడికి వచ్చిన జాతు పామును ఎవరూ గమనించలేదు. ఇంతలో ఆరేళ్ళ బాలుడు నెమ్మదివడి కేకలు వేస్తున్నాడు. అతని కరిచిందుబూ పాము మెలికలు తిరిగి ఉంది. ఆ పాము పిల్లవాడిని మూడుసార్లు కాటు వేసింది. ఆ దృశ్యం చూసిన పిల్లలంతా భయంతో కేకలు వేశారు.

ఈ కేకలు విన్న టీచర్లు అంతా అక్కడకు వచ్చారు. వారిలో శ్రీమతి జాన్ అనే టీచర్ చొరవతో తనవద్దనున్న పేపర్‌ను పాము పడగపైన వేసింది. అనంతరం పాము తోక పట్టుకొని గట్టిగా లాగింది. పిల్లవాడిని ఆస్పత్రికి చేర్చారు.

జీవితంలో ఎప్పుడూ పామును చూడలేదని ఆ దృశ్యం తలచుకొంటే శరీరం జలదరిస్తుందని ఆమె అన్నారు.

ఆ బాలుడు ఆస్పత్రిలో కోలుకుంటూ వున్నాడు.

పాము కూడా ఆస్పత్రి ప్రయోగశాలలో సజీవంగా వుంది.

'కుటుంబ నియంత్రణపై జాతీయవిధానం'

సెప్టెంబరు 9 న గద్వాల్‌లో సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 6

"కుటుంబ నియంత్రణపై జాతీయ విధానం"నమన్న మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్‌లో సెప్టెంబరు 9 వ తేదీన జరుగుతుంది వైద్య ఆరోగ్య సర్వీసుల (కుటుంబ నియంత్రణ) అదనపు డైరెక్టర్ డాక్టర్ పి. వి. రమణి సదస్సును ప్రారంభిస్తారు.

ఈ సదస్సును మహబూబ్‌నగర్ జిల్లా డైరెక్టర్ లాప్ ఫిడా పరిషత్, వైద్య ఆరోగ్య డైరెక్టరేట్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

కల్లు కల్తీ నేరానికి ముగ్గురికి రెండేళ్ళు శిక్ష

వరంగల్, సెప్టెంబరు 6

వరంగల్‌కు చెందిన శ్రీ యు. తులు టి. విఠల్, రామచంద్రారెడ్డి, రాజస్వామి అనే కంట్రాక్టర్లకు కల్లులో మత్తుమందు కలిపినందుకుగాను వరంగల్ జిల్లా మేజిస్ట్రేటు కోర్టు ముప్పిన్ శ్రీ సాగిరెడ్డి ఒక్కొక్కరికి రెండేళ్ళ కఠిన కారాగార శిక్ష, నిమ్మా రూ పాయల జరిమానా విధించారు.

వరంగల్ ఆహార దాన్యాల ఇన్‌స్పెక్టర్ శ్రీ రత్నాకరావు నాయుడు ఈ కేసును నిర్వహించారు.

బార్ అసోసియేషన్ ఎన్నికలు

1976-1977 సంవత్సరం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా శ్రీ టి. కాసారెడ్డి, ఉపాధ్యక్షులుగా శ్రీ ఆయోధ్య రామయ్య, కార్యదర్శిగా శ్రీ కంకరయ్య, సహాయ కార్యదర్శిగా శ్రీ వి. రామన్నలు ఎన్నికయ్యారు.

'కుటుంబ నియంత్రణపై జాతీయవిధానం'

సెప్టెంబరు 9 న గద్వాల్‌లో సదస్సు

హైదరాబాద్, సెప్టెంబరు 6

"కుటుంబ నియంత్రణపై జాతీయ విధానం"నమన్న మహబూబ్‌నగర్ జిల్లాలోని గద్వాల్‌లో సెప్టెంబరు 9 వ తేదీన జరుగుతుంది వైద్య ఆరోగ్య సర్వీసుల (కుటుంబ నియంత్రణ) అదనపు డైరెక్టర్ డాక్టర్ పి. వి. రమణి సదస్సును ప్రారంభిస్తారు.

ఈ సదస్సును మహబూబ్‌నగర్ జిల్లా డైరెక్టర్ లాప్ ఫిడా పరిషత్, వైద్య ఆరోగ్య డైరెక్టరేట్‌లు సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి.

లారీకి నిప్పంటుకొని డ్రైవర్, క్లీనర్ మృతి

కడలూరు, సెప్టెంబర్ 6

ఇక్కడికి సమీపంలో నున్న చెట్టుకు లారీ గుద్దుకొని లారీకి నిప్పు అంటుకున్నది. పరిణామంగా లారీ డ్రైవరు, క్లీనర్ మృతి చెందారు.

నాటక విజ్ఞాన సర్వస్వ ప్రచురణను సంగీత నాటక అకాడమీ చేపట్టాలి

శ్రీనివాసచక్రవర్తి సంతాప సభలో పలువురు సూచన

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాదు, సెప్టెంబరు 6

కీర్తిశేషులు శ్రీ శ్రీనివాస చక్రవర్తి రచనలలో పూర్తయి ప్రచురణకు సిద్ధంగా వున్న "నాటక విజ్ఞాన సర్వస్వము" ప్రచురణను సంగీత నాటక అకాడమీ చేపట్టాలని హైదరాబాదు అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యాన జరిగిన సభలో పలువురు సూచించారు.

శనివారం సాయంత్రం ఆమీర్‌పేటలో జరిగిన సంతాప సభకు డాక్టర్ నాయని కృష్ణకుమారి అధ్యక్షత వహించారు.

ప్రదేశ్ అ. ర. వం. ప్రధాన కార్యదర్శి శ్రీ రాంభట్ల కృష్ణమూర్తి ప్రసంగిస్తూ శ్రీ శ్రీనివాస చక్రవర్తి వ్రాసిన విషయాన్ని క్లుప్తంగా వివరించిన అనంతరం పేరవ సాగించే బాధ్యత, రచయితలకు హేతువాద దృక్పథం తప్పనిసరిగా వుండాలని విశ్వసించిన రచయిత అని నిరూపించారు. శ్రీనివాస చక్రవర్తి నాటక విజ్ఞాన సర్వస్వము నాటకరంగ సాహిత్యంలోనే అపూర్వమైన కృషి. ఈ గ్రంథప్రచురణ ఆయన జీవించివుండగా సాధ్యం కాలేదు. ఇప్పటికైనా ప్రదేశ్ సంగీత నాటక అకాడమీవంటి సంస్థలు పూనుకొని ప్రచురించవలసిన అవసరమని ఆయన అన్నారు.

ప్రదేశ్ అ.ర.వం. అధ్యక్షవర్గసభ్యులు శ్రీ గజ్జెల యల్లారెడ్డి ప్రసంగిస్తూ శ్రీనివాస చక్రవర్తి వ్యక్తిత్వం అసాధారణమైనదని అన్నారు. ఒకవ్యక్తి జీవితంలో చేయలేనంతటి సాహసి సేవ చేశారు. ఏనాడూ వదలుకోలేదు, ప్రయాసలు, డబ్బుకోసం పాకులాడలేదని శ్రీ మల్లారెడ్డి జోహార్లర్పించారు. శ్రీ కడియాల గోపాలరావు కూడా ప్రసంగించారు.

నల్గొండ ఇప్టాం, ఖండేకర్, పులువురు కవయిత్రులు, చక్రవర్తిల గౌరవార్థం సభ మౌనం పాటించి శ్రద్ధాంజలి ఘటించింది.

సభారంభంలో శ్రీ రాజేంద్రప్రసాద్ స్వాగతం చెప్పారు. శ్రీనివాసచక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి సభ శ్రద్ధాంజలి ఘటించింది.

గిరిజన వసతి గృహానికి ప్రారంభోత్సవం: రంపచోడవరంలో

[విశాలాంధ్ర విలేకరి]

రాజమండ్రి, సెప్టెంబరు 6

ఇక్కడకు సమీపంలోగల రంపచోడవరంలో సుమారు రు.78 వేలఖర్చుతో నిర్మించిన గిరిజన బాలికల వసతి గృహానికి ప్రభుత్వ గిరిజన, సాంఘిక సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ ఎస్.ఆర్. శంకరన్ ఇటీవల ప్రారంభోత్సవం చేశారు.

అంతకుముందు శ్రీ శంకరన్, సంక్షేమ శాఖ డైరెక్టర్ శ్రీ టి. మాధవరావు, జిల్లా కలెక్టర్ శ్రీ యు. వి. రామచంద్రరావు, సబ్ కలెక్టర్ శ్రీ ఆర్. వి. అగర్‌వాల్, రాజమండ్రిలో కలిసి కింగిందలపాడులోని గిరిజన వ్యవసాయాభివృద్ధి సంస్థను రంపచోడవరంలోని గోదావరి పైపుప్ కర్మాగారాన్ని సందర్శించారు.

అనంతరం శ్రీ శంకరన్ రంపచోడవరంలో మాట్లాడుతూ నిర్మించబడిన గిరిజన కార్పొరేషన్ అధీనపు కార్యాలయానికి, గోదావరికి ప్రారంభోత్సవం జరిపారు.

పై అధికారులు 15 వేల ఖర్చుతో నిర్మించబడిన చినదారంగిబెర్వను సందర్శించారు. ఈ చెర్వువల్ల 15 యకరాలకి నీటి సదుపాయం అభివృద్ధి అవుతుంది.

మునిమిల్లి గ్రామాన్ని సందర్శించి గ్రామ ప్రజలకి ప్రభుత్వం కలుగచేసే పథకాలను పూర్తిగా వినియోగించుకోవాలని చెప్పారు.

అక్కడనే కార్యదర్శి శ్రీ శంకరం 15 మంది గిరిజన రైతులకూ భూమి పట్టాలను పంచి పెట్టారు.

మారేడుమిల్లి మండలంలోని దేవరపల్లి గ్రామంలోని ఆశ్రమ పాఠశాలను, గిద్దాడ గ్రామంలోని క్రిపి కేంద్రాన్ని సందర్శించారు.

అనంతరం మారేడుమిల్లిలోని కోకో వ్యవసాయ క్షేత్రాన్ని, యద్దుబూడులోని కాఫీ తోటలను సందర్శించారు.

శ్రీ శంకరన్ కొత్తపాడు గ్రామానికి చెందిన 20 మంది గిరిజన రైతులకు 107 యకరాలకు భూమిపట్టాలు పంపిణీ చేశారు. పై అధికారులతో వారు జిల్లా గిరిజన సంక్షేమ శాఖాధికారి శ్రీ వి. ఆర్. సోమయాజులు రంపచోడవరం, మారేడుమిల్లి తాసిల్దార్లు శ్రీ ఎ. జయరామారావు శ్రీ ఎ. గాంధి కూడా వున్నారు.

తుమ్మూర్జి సంతాప సభ

పట్టణ ప్రముఖుడు మండలి అధ్యక్షులు శ్రీ నాదెళ్ల నరసింహమూర్తి అధ్యక్షతను పౌర అధ్యక్షతను పౌర శ్రీరాములు గ్రంథాలయంలో స్వర్గీయ కుమార్జి సంతాప సభ జరిగింది.

రచయిత శ్రీ పడాల రామారావు, శ్రీ కె. జగన్నాథశర్మ, శ్రీ ప్రసాదు గుప్త మూర్తి, శ్రీ బొడ్డు బుల్లెమ్మాయి, శ్రీ కొట్టాపు లక్ష్మణస్వామి కుమార్జి కథా పరిస్థితులను గురించి మాట్లాడుతూ వారి మరణం కథా రంగానికి తీరని లోటని అన్నారు.

కుమార్జి మృతికి ప్రధాన సంతాపాన్ని వెలిబుచ్చుతూ తీర్మానించి వారి కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవలసిన అవసరం వుందని ప్రతి కళాకారుడు యథోచిత సహాయాన్ని అందజేయాలని ఆంధ్రప్రదేశ్‌లో కళాకారుల అందరికీ విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

విశాలను శ్రీ పాదానల నరసింహమూర్తి, అధ్యాపకులు, అధ్యక్షులు ప్రజాపక్ష మండలి, బమ్మిడి పట్రంవద్ద రాజమండ్రి 1 చిరునామాకు పంపాలని కోరుతూ విజ్ఞప్తి చేశారు.

16 మంది జూదరుల అరెస్టు

స్థానిక డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీసు శ్రీ కె. సిహెచ్. వెంకటరెడ్డి యిటీవల 1 వ టౌన్ అడిషనల్ ఎస్. ఐ ట్రాఫిక్ ఎస్. ఐ. తదితర సిబ్బంది సహకారంతో హుకుంపేట దాడులు జరిపి 16 మంది జూదరులను అరెస్టుచేసి రు. 744.31 రొక్కంను, జూదపు పాచికలను స్వాధీనపరచుకున్నారు. పిఠాపురంలో పొగతాగి 65 మందిని, అసభ్యంగా ప్రవర్తించే 18 మంది స్త్రీలను అరెస్టుచేశారు.

డి ఎస్ పి ప్రత్యక్ష పర్యవేక్షణ క్రింద ఒక సబ్ ఇన్‌స్పెక్టరు, ఒక హెడ్ కానిస్టేబుల్ ఆయిదుగురు పోలీసు కానిస్టేబుల్స్ సహకారంతో ఒక ప్రత్యేక పార్టీగా ఆగస్టునెలలో ఎస్కర్ట్ ప్రకారంగా పట్టణంలో పలు ప్రాంతాలలో పెద్దఎత్తున దాడులజరిపి ప్రాక్టెట్టు ఆడగళ్ళని, వ్యభిచారాన్ని పాలాభాగం అదుపులోకి తెచ్చారు. ఇందులోనే భాగంగా ప్రాక్టెట్టు అర్థ నైజ్జు జూదం, వ్యభిచార గృహాలను నడిపే వారిని, రౌడీమూకలను అణచివేశారు.

రోటరీ గవర్నర్ విజ్ఞప్తి

రోటరీ గవర్నర్ శ్రీ కె. కామరాజు (డిస్ట్రిక్టు 315) ఇటీవల రోటరీ క్లబ్బుల మాట్లాడుతూ రోటరీ లైన్సువంటి సంస్థలు ఇతోధికంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమాలను చేపట్టి ప్రధాని ఆర్థిక సూత్రాలను వివరిస్తూ ప్రచారం చేయాలని. ఉదా॥ నేత చికిత్సా శిబిరాలను కుటుంబ నియంత్రణ కార్యక్రమాలు చేపట్టాలని విజ్ఞప్తిచేసి. రాజమండ్రి రోటరీక్లబ్ కార్యక్రమాలను ప్రశంసించారు.

క్లబ్బు ప్రెసిడెంటు శ్రీ ఎం. శ్రీరామచంద్రమూర్తి సభకు అధ్యక్షత వహించారు.

రోటరీక్లబ్ పక్షాన 9 మంది కాలేజీ పేద విద్యార్థులను దత్తత చేసుకున్నారు. వార

ఈ ఏడాది యస్. యస్. సి. ఇంటర్ వార్షిక పరీక్షల్లో ఉన్నత శ్రేణి సంపాదించుకున్న విద్యార్థి, విద్యార్థినులు గత గురువారంనాడు వీరికి రాష్ట్ర గవర్నర్ శ్రీ ఆర్. డి. భండారీ పతకాలు, యోగ్యతాపత్రాలు ప్రదానం చేశారు

ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేక రెవిన్యూ సబ్ డివిజన్

విశాఖజిల్లా అభివృద్ధి సభలో మంత్రి శ్రీ భాట్టం వెల్లడి

విశాఖపట్నం, సెప్టెంబరు 6

విశాఖపట్నం జిల్లాలోని గిరిజనుల సర్వతోముఖ అభివృద్ధికి అన్ని ఏజెన్సీ ప్రాంతాలకు ప్రత్యేకంగా ఒక రెవిన్యూ సబ్ డివిజన్ నెలకొల్పాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం యోచిస్తున్నది.

మొన్న యిక్కడ జరిగిన విశాఖపట్నం జిల్లా అభివృద్ధి మహాసభలో, గిరిజన సంక్షేమశాఖ మంత్రి శ్రీ బి. శ్యామూర్తి ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు. ఈ మహాసభ అఖిల భారత శాంతి సంఘం, ఇప్పటేల అధ్యాత్మిక సేవాసంస్థలచే నిర్వహింపబడింది.

రాష్ట్రంలోని గిరిజనులు అధికంగా ఉండే జిల్లాల్లో కేంద్రం చేపట్టే గిరిజన అభివృద్ధి పథకాల క్రింద గిరిజనులకు తగిన ప్రయోజనం మన్యంలోని పాంపిక్ ఆర్థిక వ్యవస్థ ఇవి రూపుమాపేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదంతో ఉంటున్నారు.

వారి అభివృద్ధికై చేపట్టిన పథకాలను సాధించిన విజయాలను, కేటాయించిన మొత్తాలనూ ఈ సందర్భంలో ప్రభుత్వం, పథకాల్లేకపోవడం చేసిన పురోగతి యోగ్యతలను ఆయన వివరించారు

గోదావరి జిల్లాలను రాజమండ్రి మండి విశాఖపట్నం జిల్లాలను సరిపోల్చి చేసి జిల్లాలో వ్యవసాయ పారిశ్రామిక అభివృద్ధి జరిగే అట్టు చూడాలని నిర్ణయించారు

ఇండ్లస్థలాల కేటాయింపు పథకం

కడప, సెప్టెంబరు 6

రాష్ట్రంలో ఇండ్లులేని వారికి ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఆఖరివారికి ఇండ్లస్థలాలు ఏర్పాటు చేసేందుకు ఒక పథకాన్ని రూపొందించి ప్రభుత్వం రూపొందించింది.

మొన్న ఇక్కడ జరిగిన ఉపాధ్యాయ సంఘాల రాష్ట్రస్థాయి ఫెడరేషన్ వార్షిక సదస్సులో ఒరిస్సా రెవిన్యూ మంత్రి శ్రీ బిల్లవ్ పాణిగ్రాహి ప్రసంగిస్తూ పై విషయం తెలిపారు.

ప్రభుత్వ ఆర్థిక విధానాల విజ్ఞతకు బిర్లా కితాబులు!

బెంగుళూరు, సెప్టెంబరు 5

రామన్నకాలంలో భారత ఆర్థిక వ్యవస్థ పద్ధతి ఎత్తున పురోగతి సాధిస్తుందని ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ జి. డి. బిర్లా నేడిక్కడ అన్నారు.

బెంగుళూరు స్టాక్ ఎక్స్ఛేంజి సభ్యులను ఉద్దేశించి ఆయన ప్రసంగిస్తూ అన్నారు. రాష్ట్రంలో ఉత్పత్తి పెరుగుదల పెల్ల ఆర్థిక వ్యవస్థ పుంజుకుంటున్నదని అన్నారు.

కేంద్ర ప్రభుత్వం వరిపై ఆలోచనను అనుసరించి స్వావలంబన సాధించడానికి ఇవ్వడం దేశంలో ఉత్పత్తి పెరుగేటట్లు సంతరించుకొన్నదని, దాదాపు ద్రవ్యోల్బణాన్ని అదుపుచేయడం ఉత్పత్తి పెరుగడం విదేశీమారక ద్రవ్యం పరిధి మెరుగుపడడం జరిగిందని అన్నారు.

అభివృద్ధి పథకాలు ప్రకటించిన తరువాత దేశంలో పారిశ్రామిక రంగం నెలకొనడంతోపాటు కేంద్రం అనుసరిస్తున్న ప్రోత్సాహకమైన పారిశ్రామిక విధానం వల్ల మంచి పారిశ్రామిక వాతావరణం నెలకొందని ఆయన అన్నారు.

కేంద్రంలోను, రాష్ట్రాల్లోను రాజకీయ సుస్థిరత వున్నందుకు ఆయన హర్షం వెలిబుచ్చారు. కొన్ని రంగాల్లో తీసుకున్నవరళ చేయడం, దేశదేశాలపై ఆంక్షలు ఎత్తివేయడం, దేశంపై ఆంక్షలు విధించడం పారిశ్రామిక ఉత్పత్తికి పూతమిచ్చిందని ఆయన అన్నారు.

ఇంతవరకు పరిశ్రమలు పెట్టుకొని గ్రామీణ ప్రదేశాలను నాక్ ఎక్స్ఛేంజి సభ్యులు పరిశీలించుకోవాలని కోరారు

ఎభ్ అధ్యక్షత వహించిన కర్ణాటక పరిశ్రమల మంత్రి శ్రీ యస్. యం. కృష్ణ మాట్లాడుతూ అభివృద్ధిపథంలో ప్రవేశించిన తరువాత దేశంలో ప్రజాంతి ఎదిగి నెలకొన్నదని అన్నారు.

దేశ పారిశ్రామికాభివృద్ధిలో బిర్లాగారు కీలకపాత్ర వహిస్తూ యువ పారిశ్రామికవేత్తలు ఆయన నుండి ఉత్సాహం పొందాలని కోరారు.

బెల్గాంలో సిమెంటు ఫ్యాక్టరీ స్థాపనకు బిర్లా చేస్తున్న ప్రయత్నాలకు రాష్ట్ర ఎక్కువ తోడ్పడుతుందని ఆయన తెలియజేశారు.

ప్రభుత్వ న్యూస్ ప్రింట్ విధానంపట్ల హర్షం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

ప్రభుత్వం అవలంబిస్తున్న న్యూస్ ప్రింట్ వ్యాపారి ప్రకటన విధానాల పట్ల భారత భాషా పత్రికల అసోసియేషన్ కార్యవర్గం హర్షం వ్యక్తం చేసింది.

భాషా పత్రికలు ఎదుర్కొంటున్న సమస్యలపై సమగ్రంగా రేడియో భాష మంత్రి శ్రీ వి. సి. శుక్లాకు మెమొరాండం సమర్పించాలని కార్యవర్గ సమావేశంలో నిర్ణయించారు.

సమావేశం ముగిశాక అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ నరేంద్రజీ రీ విలేకరులకు ఈ విషయాలు తెలిపారు.

పత్రికోద్యోగ సంఘాలు పత్రికా పరిశ్రమ "వెన్నెముక విరిగేలా పుడ్డదని" అని అన్నారు.

నేటి పేడింగ్ కార్పొరేషన్ మంచి న్యూస్ ప్రింట్ పొందడంలో దుర్భరమవుతున్న ఇబ్బందులను ప్రభుత్వ దృష్టికి తేవాలని నిర్ణయించారు.

టిక్కెట్టులేని ప్రయాణీకులనుండి పెద్దమొత్తం వసూలు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 5

గత సంవత్సరం జూలై నుండి, పారం భించిన టిక్కెట్టులేని ప్రయాణీకుల పట్టివేత కార్యక్రమం వలన రైల్వేలకు ఎక్కువ ఆదాయం లభించి దాని ఆదికా వృద్ధికి ప్రకటనలో తెలుపబడింది

గత సంవత్సరం జూలై ఒకటో తేదీ నుండి 1976 జూన్ 30 వరకు టిక్కెట్టు లేని, సరియైన టిక్కెట్టులేని, సామాన్య బుక్ చేయని ప్రయాణీకుల నుండి రు 4.8 కోట్లు వసూలు చేయడం జరిగింది. దీనికి తోడు టిక్కెట్టులేని ప్రయాణీకులకు కోరుచు విధించి జరిమానా రూపంగా రు. 34 లక్షలు చెల్లించారు

టిక్కెట్టులేకుండా ప్రయాణం చేస్తున్న 20 లక్షల 48 వేల మంది ప్రయాణీకుల నుండి రు 3.465 కోట్లు, సామాన్య బుక్ చేయని ఒకలక్ష 57 వెయ్యిమంది ప్రయాణీకుల నుండి రు 1.325 కోట్లు వసూలు చేయడం జరిగిందని తెలియచేయ బడింది.

ఈ సంవత్సరంలో అన్ని రైల్వేల్లోను 94 వేల ప్రత్యేక బాధులు జరిపి, టిక్కెట్టు లేని ప్రయాణీకులను పట్టుకోడం జరిగింది.

మార్కెట్ ధరలు

విజయవాడ, సెప్టెంబరు 6

విజయవాడ అగ్రికల్చరల్ మార్కెటింగ్ డైరెక్టర్ వేసి అందజేసిన 4-9-76 నాటి రోజు ధరలు క్వింటాల్ కు వంద అర్థణాల పద్దులు మినహా)

ధాన్యం

	మహారి	అక్కిబియ్యం
విజయవాడ	100.00	84.00

బియ్యం

విజయవాడ	165.00	156.00

అపరాలు

	కందులు	పెసలు
విజయవాడ	145.00	30.00
నాగమండి	146.00	295.00
గుంటూరు	—	—

	పెసలు	శనగలు
విజయవాడ	120.00	140.00
నాగమండి	1[illegible]0.00	—
గుంటూరు	—	—

వేరుశనగ

	పప్పు	కాయ
విజయవాడ	—	720.00
నంద్యాల	337.50	6[illegible]0.00

బెల్లం

	పచ్చకం	పచ్చకం
అనకాపల్లి	25.50	23.-5
తాడేపల్లి గూడెం	—	—

ధనియాలు

విజయవాడ	600.00

కారం

	కొత్తిమిర	తొంగలి
పుగ్గిరాల	352.00	340.00
కడప	—	—

మిర్చి

	పచ్చకం	పచ్చకం
గుంటూరు	620.00	450.00

చింతపండు

	పచ్చకం	పచ్చకం
విజయవాడ	370.00	800.00

కొబ్బరి నూనె

	(100 కొబ్బరి)	నూనె
విజయవాడ	600.00	700.00
పాలకొల్లు	600.00	700.00

బొంగాయి

బంగారాంపేట 10 గ్రాము	634.[illegible]
వెండి స్వాతి (కిలో)	1190.0

ప్రత్తి

	పొడవు	లక్ష్మి
ఆకోలా	—	—

హరిప్రసాద్ కంబైన్స్

పారుగింటి పుల్లకూర

దర్శకత్వం: వి. మధుసూదనరావు నిర్మాత: అట్లూరి హనుమంతరావు

1976లో నటరత్న చిత్రాలన్ని మీ అభిమానం చూరగొన్నాయి!

మీ అభిమానం విశేషంగా అందుకుంటున్న చిత్రం!

చూడండి....

త్రివేణి పుష్పక్స్

బంగారుమనిషి

తారాగణం: శ్రీదేవి, రంగనాథ్

నిర్మాత: వి. దేవదాస్

దర్శకత్వం: ఎ. భీమ్‌సింగ్

VIJAYA

కావలెను

సోవియట్ యూనియన్‌నుండి వెలువడే ఇంగ్లీషు పత్రికలకు, రాష్ట్రవ్యాపితంగా చందాదార్లను చేర్పించుటకు కనీసం ఇంటర్మీడియట్ స్థాయి. సెక్యూరిటీ డిపాజిట్ కట్టగల సమర్థులైన యువతీ, యువకుల నుండి దరఖాస్తులు కోరబడుచున్నవి

సెలెక్టు చేయబడిన వారికి నెలకు రు 200/- జీతం. మరియు వారు చేయువ్యాపారంపై 10% కమీషను. ప్రయాణఖర్చులు ఇవ్వబడును

అవసరమైన సర్టిఫికెట్లతో, పాస్‌పోర్టు సైజు ఫొటోతోదరఖాస్తులను ఈ దిగువ అడ్రస్‌కు 16-9-76 లోగా పంపగోరుచున్నాము

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్,
చంద్రం బిల్డింగ్స్, విజయవాడ-4.

ఆంధ్రయూనివర్సిటీ

వాల్తేరు, సెప్టెంబరు 6

1976 ఆగస్టులో ఆంధ్రా యూనివర్సిటీ వైస్ చాన్సలర్ పెద్దాపురపు జారీచేసి జారీ చేసిన ఆదేశాలతో ఆయా పత్రికలలో సెమిస్టరీ సిస్టం కింద కృతార్థులయిన అభ్యర్థుల పేర్లు యీ క్రింది విధంగా ప్రకటించబడ్డాయి

యం. యస్‌సి డిగ్రీ

(సెమిస్టర్ సిస్టం క్రింద)

బాచ్ II కెమిస్ట్రీ

ఫైనల్

రెగ్యులర్ పరీక్షలు రేటు:
742 01 09 26 30 51 61 64

ప్రతిభ రేటు
742 10 11 13 32 38 40 42 44 47 48 55 60 63 66 67 72

ఈ క్రింది నెంబర్లు గల అభ్యర్థులు పరీక్షలు తప్పారని ప్రకటించబడినవి
742 5 103 04 10 12 16 17 18 22 23 24 25 27 28 31 34 37 41 45 46 49 50 52 53 56 57 58 59 65 71 73

యం.ఎస్.సి (టెక్) డిగ్రీ

(సెమిస్టరీ సిస్టం కింద)

జియోఫిజిక్స్

ఫైనల్

ప్రథమ రేటు: 41 52 53 54 56 57 60 61 62 63 66 68 70 73 75 76 77 79 80

ఈ క్రింది నెంబర్లు గల పరీక్షలు తప్పారని ప్రకటించబడ్డాయి.
4 5 58 14

యం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్)

యం. టెక్ (కెమికల్ ఇంజనీరింగ్) లో యీ క్రింది రిజిస్టరీ నెంబర్లు వారు ప్రథమ శ్రేణిలో పాసయ్యారు.
3-బి
6-ఎ

ఆంధ్రయూనివర్సిటీ సెనేట్ సమావేశం

వాల్తేరు, సెప్టెంబరు 6

ఈ నెల 18 వ తేదీ ఉదయం సెనేట్ హాల్ లో ఆంధ్ర యూనివర్సిటీ సెనేట్ సమావేశం జరుగుతుంది

ఈ నెల 15 వ తేదీ ఉదయం సెనేట్ హాలు లో ఆంధ్ర యూనివర్సిటీ అకాడమిక్ కౌన్సిల్ సమావేశం జరుగుతుంది.

ప్రభాకరానికి హస్తసాముద్రికము పిచ్చిఅయితే, గొప్పప్రభాకరం పిచ్చి. వీరిద్దరి పిచ్చి ఎలాకుదిరిందో!

సెప్టెంబరు 10 వతేదీ విడుదలకానున్న

చిత్రభానుప్రొడక్షన్స్

వధూవరులు

కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం: డి. వేణుగోపాల్ * స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వం: వి.డి.విజయబాబు

సంగీతం: మాస్టర్ వేణు

చూడండి!



ఆంధ్ర: షోకింగ్ ఫిలిమ్స్
బిడెడ్ జయశ్రీ ఫిలిమ్స్
సైదాబాద్: శిల్పశ్రీ ఫిలిమ్స్

ప్రపంచములో ప్రప్రథమం

ప్రీమియర్ ట్రాన్సిస్టర్ పాల్కి

అదనపు మీడియంవేవ్ విస్తరణ ప్రత్యేక ఆకర్షణ!

శబ్దగ్రహణ ప్రక్రియలో సాంకేతికంగా ఒక విప్లవాత్మక పద్ధతితో ఎన్నో దశాబ్దాల పరిశోధన ఫలితమే ఈ ప్రీమియర్ పాల్కి ట్రాన్సిస్టర్ మీరు మీడియంవేవ్ స్టేషన్లన్నీ సుస్పష్టంగా, తేలిగా వినవచ్చు మీడియంవేవ్ బాండ్ విస్తరణ వలన మాత్రమే ఇది సాధ్యం ఇప్పుడు ఉన్న రేడియోలన్నిటిలో దీని శబ్దగ్రహణశక్తి అధికం మీదగ్గరలోని ప్రీమియర్ పాల్కి డీలరు వద్ద స్వయంగా చూసి ఈ నిజాన్ని తెలుసుకోండి!



రేడియో

బుధవారం — సెప్టెంబరు 8
ఈ 1898 ... భద్ర 17

హైదరాబాద్ (ఎ)

6.00 వందేమాతరం; 6.10 భక్తిరంజని; భావద్గీత 6.55 కవితాంజలి 7.15 జానపద గేయాలు; 7.30 వార్తలు; 7.45 సంగీతం - శ్రీకృష్ణ సత్య మాయాబజార్. జీవితరంగం, తీర్చుకుందాం మీ తీరులు, పూజ అమ్మవారి వ్రతం ద్రౌపది 8 25 జిల్లా సమాచార లేఖ; 8.30 సంగీతం - గానం; 11 45 ఉన్నత పాఠశాలకు, 12.20 హిందీ పాఠం; 12 40 కార్మికుల కార్యక్రమం; 1.00 చలనచిత్ర సంగీతాలు, చిత్రగీతం, అందం కోసం పందెం, కొడెకాళ్ళు, తండ్రిహామ తులాలరం; 1.20 పాడి పంట, 1 30 మహిళాసమాజం; 2.10 హైస్కూళ్ళకు, 5.30 సంగీత శిక్షణ (విజయవాడ మండి), 5 45 సంగీతం - గానం; 6 35 గ్రామ సీమలు, 7.15 పంటసీమలు; 7.45 వార్తా వాహిని; 8.00 మీకు కోరిన పాటలు 8 30 ప్రసంగం; 8.45 లలిత సంగీతం - మేరదరాజులు; 9 45 ధ్వని - సాహిత్య చర్చా కార్యక్రమం; 10. 0 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

6.00 వందేమాతరం, 6.10 భక్తి రంజని, దేశభక్తిగేయం, నామావళి; 6.50 పాలం పనులు 7.15 జానపద గేయాలు; 7.30 వార్తా వ్యాఖ్య - ఏ. వెంకటరావు; 7 40 సాహిత్యమధు; 7.45 చిత్రతరంగిణి 8 30 శ్రీమతి ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి - 1.45 ఉన్నత పాఠశాలకు. 12 05 శ్రీమతి ప్రభాకర కృష్ణమూర్తి శాస్త్రి గానం. 12.40 కార్మికుల కార్యక్రమం 1 00 పొన్నా - పొంగడ 1 05 చిత్రతరంగిణి 1 30 మహిళా సమాజ కార్యక్రమం; 2.10 హైస్కూళ్ళకు 5.30 సంగీత శిక్షణ పీఠికలకు 5.4 లలిత సంగీతం - కోటిమిల్లి మీనాక్షి 6 05 కబుర్లు 6 3 యువవాణి -హిందూస్థానీ సంగీతం; 7.15 పంటసీమలు, 8.00 శ్రీలయకుశులలో వారి 8 15 దీక్ష చిన్న నాటిక; 8 25 రచయితలు 9.15 ఆంగ్ల ప్రసంగం; 9 30 లలిత సంగీతం కోరుమిల్లి మీనాక్షి; 9 45 ధ్వని - సాహిత్య చర్చా కార్యక్రమం - శ్రీరామ యుగం; 10.30 ప్రసార సమాప్తి.

విశాఖపట్టణం

405.4 మీ. (740 కి. హెర్ట్జ్)

ప్రసారము - I

6.00 వందేమాతరం. సుప్రభాతం; 6.05 భక్తిరంజని వేదాంత దేశికుని దయాశతకం నుండి శ్లోకాలు వ్యాఖ్యానం తీర్థ కృతులు పుష్పాంజలి - భక్తిగేయాలు 6.40 ప్రసార విశేషాలు, 7 45 ఎదురుపాట

ప్రసారం-II

12 05 మధుమంజరి, 1.05 ఎస్. రజనీ - వేణువు

(I II, ప్రసారాలలో మిగతా కార్యక్రమాలు విజయవాడ వలె).

ప్రసారము III

5.45 వాద్యగోష్ఠి 6.25 ప్రసార విశేషాలు, వాద్యసంగీతం; 6 50 ఉషఃకాంతులు 8 00 రాగంపాలి; 8 30 ప్రసంగం; 9 30 ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యం కోకిలం-గానం; 9 45 ధ్వని సాహిత్య చర్చా కార్యక్రమం; 10.30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)

కడప

ప్రసారము I

857.1 మీ. (54, 6. హెర్ట్జ్)

6.00 వందేమాతరం; సుప్రభాతం 6 10 భక్తిరంజని - ముదికొండి వీరభద్ర మూర్తి పుట్టపర్తి సాయిబాబాదాస్యం కీర్తనలు; 6.40 మహిషాసురుడు - కొంపెల్ల దక్షిణామూర్తి; 7 30 కర్ణాటక సంగీతం - డి కె ఎట్టమ్మాళ్ - గానం; 8.30 చిత్ర మంజరి - మనుషుల్లో దేవుడు, మంచి మనుషులు, మాతృదేవత, అడవిలో అదృష్టం, బంగారు కలలు, ఎదురులేని మనిషి యశోద కృష్ణ, మంచిమనసులు.

ప్రసారం - II

12 05 చిత్రలహరి-నాకోట రహస్యం మండి 1.00 సంగీతామృతం - భూపాల మంగళం సోదరీమణులు - గానం.

ప్రసారం - III

5 45 ప్రాంతీయ సంగీతం; 6.05 స్థానిక ప్రకటనలు. 6 0 రాయలసీమ వార్తలు. వాతావరణం; 8 00 అభిరుచి; 9 30 వేదకర్మ - అధ్యాపకులు డా॥ కె. సూర్యప్రకాశరావు ప్రసంగం

(మిగతా కార్యక్రమాలు హైదరాబాదు వలె)



విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ప్రింటర్ అండ్ పబ్లిషర్ : టి. వెంకటేశ్వరరావు, ఎడిటర్ : పి. రామచారి, ముద్రణ. విశాలాంధ్ర ప్రెస్, విజయవాడ-520004, R. No. 1138/57